మహబూబ్‌నగర్
వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# ప్రతిభా అవార్డులతో విద్యార్థుల్లో పోటీ తత్వం పెరుగుతుంది

◆ మంత్రి డా. వాకిటి శ్రీహరి


మాట్లాడుతున్న మంత్రి డా.వాకిటి శ్రీహరి


ప్రతిభా అవార్డులు అందజేస్తున్న మంత్రి వాకిటి శ్రీహరి, కలెక్టర్ సిహెచ్ ప్రియాంక

**నారాయణపేట, మే 29 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంజనా గార్డెన్స్‌లో పీఆర్టీయూ టీఎస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పదో తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రతిభా అవార్డుల ప్రధానోత్సవం, అలాగే వంద శాతం ఉత్తీర్ణత సాధించిన ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే నిర్మాణం అవుతుందని, నేటి విద్యార్థులే రేపటి పౌరులు, శాస్త్రవేత్తలు, దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించే సృష్టికర్తలని విద్య అనేది దేశానికి పునాది అని,తరగతి గదిలో పిల్లలకు అందించే నాణ్యమైన విద్య, నైతిక విలువలు, సాంకేతిక పరిజ్ఞానం దేశ భవిష్యత్తును నిర్ణయిస్తాయని అన్నారు పీఆర్టీయూ జిల్లా శాఖ చేపట్టిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంపొందిస్తుందని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న వారే ఉన్నత స్థాయికి ఎదిగారని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని మంత్రి సూచించారు ప్రభుత్వ బడులు సిరులు అని, ప్రభుత్వ ఉపాధ్యాయులు సమాజానికి వరమని అభివర్ణించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధనలో ఉపాధ్యాయుల కష్టం,చెమట, బీదరికం దాగి ఉంటాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న వారికి తాము చదివిన బడికి, పుట్టిన ఊరికి సేవ చేయాలనే తపన ఎక్కువగా ఉంటుందని చెప్పారు రాష్ట్రవ్యాప్తంగా పదో తరగతి ఫలితాల్లో నారాయణపేట జిల్లా 19వ స్థానం నుంచి 14వ స్థానానికి చేరుకుందని, భవిష్యత్తులో మొదటి స్థానాన్ని సాధించాలని ఆకాంక్షించారు. పదో తరగతి విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేందుకు తన స్వంత నిధులతో రూ.25 లక్షల వ్యయంతో మక్తల్‌లో డిజిటలైజ్డ్ యానిమేషన్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు.ప్రతిభా అవార్డులు అందుకున్న విద్యార్థుల ఫోటోలతో ఆయా ప్రభుత్వ పాఠశాలల వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందని మంత్రి సూచించారు విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరచాలని, మైదానంలో ఎన్నిసార్లు ఓడినామళ్లీ గెలవాలనే కసి పెరుగుతుందని అన్నారు పదో తరగతి తర్వాత వచ్చే ఇంటర్మీడియట్ విద్యార్థుల జీవితంలో కీలక మలుపు అని, తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తే ఆరు సంవత్సరాల్లో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని చెప్పారు. ఉపాధ్యాయులు ఒత్తిడిలో ఉండరాదని, ప్రభుత్వం బదిలీలు, పదోన్నతులు కల్పించిందని తెలిపారు ఉపాధ్యాయుల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు మక్తల్, నారాయణపేట,కొడంగల్ ఎత్తిపోతల పథకం పూర్తయితే లక్షా 20 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని, తద్వారా ఆర్థిక పరిస్థితులు మెరుగుపడి విద్యావ్యవస్థ అభివృద్ధి చెందుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ అవార్డులు అందుకున్న విద్యార్థులు భవిష్యత్తులోనూ ఇదే విధంగా ప్రతిభ చాటాలని సూచించారు. ప్రభుత్వం విద్యాశాఖకు పూర్తి సహకారం అందిస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతున్నారని తెలిపారు.యంగ్ ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం, పాఠశాలల్లో ఉదయం అల్పాహారం అమలు వంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక మాట్లాడుతూ పదో తరగతి ఫలితాలతో పాటు ఎఫ్‌ఎల్‌ఎన్, ఎస్ఈఆర్‌టీలో జిల్లాకు మంచి ర్యాంకులు రావడం గర్వకారణమన్నారు అత్యధిక మార్కులు సాధించిన వారిలో ముగ్గురుఅమ్మాయిలు ఉండటం అభినందనీయమన్నారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించిన ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలల కంటే ఎక్కువగా ఉండటం సంతోషకరమని పేర్కొన్నారు బడిబాట కార్యక్రమం ద్వారా నమోదు సంఖ్య పెంచి వచ్చే విద్యా సంవత్సరంలో ఇంకా మెరుగైన ఫలితాలు సాధించాలని పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థిలో ఒక ప్రత్యేక ప్రతిభ ఉంటుందని, దానిని గుర్తించి దిశానిర్దేశం చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని అన్నారు. జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలన విద్య ద్వారానే సాధ్యమని స్పష్టం చేశారు అనంతరం జిల్లాలో అత్యధిక మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మంత్రి, ఎమ్మెల్సీ, కలెక్టర్ చేతుల మీదుగా ప్రతిభా అవార్డులు అందజేశారు.


మాట్లాడుతున్న కలెక్టర్ సిహెచ్ ప్రియాంక

## వర్షాలకు తడిసిన ధాన్యానికి

# మద్దతు ధరతోనే కొనుగోలు

- ◆ రైతులకు నష్టం లేకుండా ప్రత్యేక చర్యలు
- ◆ మొక్కజొన్న భారీగా దిగుబడి.. నిల్వలకు ప్రత్యేక ఏర్పాట్లు
- ◆ కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తాం
- ◆ రైతులకు నమ్మకం కలిగించే విధంగా మీడియా సహకారం అవసరం...
- ◆ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 29 ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా రైతులు ఎదుర్కొన్న నష్టాన్ని దృష్టిలో ఉంచుకుని, తడిసిన ప్రతి గింజను కూడా ప్రభుత్వ మద్దతు ధర ప్రకారం కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ప్రకటించారు. ఈ విషయంపై మీడియా ప్రతినిధులు కూడా రైతులకు సరైన సమాచారం చేరవేసి అవగాహన కల్పించాలని కలెక్టర్ కోరారు. ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు కట్టుబడి ఉందని, తడిసిన ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి అపోహలు నమ్మవద్దని రైతులకు తెలియజేయాలని సూచించారు. రైతులకు నమ్మకం కలిగించే విధంగా మీడియా సహకారం అవసరమని జిల్లా కలెక్టర్ కోరారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో వరి, మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియపై ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో అదనపు కలెక్టర్ అమరేందర్‌తో కలిసి కలెక్టర్ ఈ వివరాలను వెల్లడించారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల ముఖ్యంగా కోత దశలో ఉన్న వరి పంట తీవ్రంగా దెబ్బతిందని, రైతులు ఆందోళనకు గురయ్యారని ఆయన తెలిపారు.రైతుల ఇబ్బందులను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుని ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 35 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యంకొనుగోలు చేయగా, ఇంకా లక్ష మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేయాల్సి ఉందని కలెక్టర్ వెల్లడించారు. ఇందుకోసం అవసరమైన కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేసినట్లు తెలిపారు.ఇతర జిల్లాల్లో 90 శాతం కొనుగోళ్లు పూర్తయినప్పటికీ నాగర్‌కర్నూల్ జిల్లాలో ఇంకా కోతలుపూర్తిస్థాయిలో ప్రారంభం కాలేదని పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందన్నారు. జిల్లాలో మొక్కజొన్న దిగుబడి గణనీయంగా పెరిగిందని, సాధారణంగా ఎకరానికి 25 టన్నులు రావాల్సి ఉండగా ఈసారి 50 నుంచి 60 టన్నుల వరకు దిగుబడి వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు 1,75,000 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేశామని, ఇంకా రైతుల వద్ద ఉన్న దిగుబడిని కొనుగోలు చేసేందుకు చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. మొక్కజొన్న భారీ దిగుబడి రావడంతో రవాణా,కూలీల, నిల్వ, సమస్యలు తలెత్తుతున్నాయని, ఇప్పటికే జిన్నింగ్ మిల్లుల్లో నిల్వలు ఏర్పాటు చేశామని తెలిపారు. అవసరమైతే ప్రత్యేక అధికారాలతో ఫంక్షన్ హాళ్లను కూడా తాత్కాలిక గోదాములుగా వినియోగిస్తామని స్పష్టం చేశారు. తడిసిన ధాన్యానికి కూడా నాణ్యత ప్రమాణాల్లో కొంత సడలింపుతో కొనుగోలు చేపడుతున్నామని కలెక్టర్ పేర్కొన్నారు.రైతులు నష్టపోకుండా వారికి న్యాయమైన ధర అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అవకతవకలు జరగకుండా కఠిన పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో వరి, మొక్కజొన్న కొనుగోళ్లను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు. రైతులు తమ ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి నమోదు చేసుకోవచ్చని సూచించారు. రసీదుల జారీ, తూకం, నిల్వ, రవాణావంటి అన్ని దశల్లో స్పష్టమైన విధానాలు అమలు చేస్తామని తెలిపారు.మధ్యవర్తుల జోక్యాన్ని పూర్తిగా అరికట్టేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ చెప్పారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తాగునీరు, నీడ, తాత్కాలిక వసతులు వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. మండల స్థాయి అధికారులు ప్రతి రోజు కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షిస్తూ నివేదికలు సేకరిస్తారని, రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని వెల్లడించారు.అలాగే జిల్లాలో వరి, మొక్కజొన్న కొనుగోళ్లకు అవసరమైన గన్ని బ్యాగుల నిల్వ పూర్తిగా అందుబాటులో ఉందని, అవసరానికి 20 శాతం అదనపు స్టాక్ కూడా సిద్ధంగా ఉంచినట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. రైతుల ధాన్యం కొనుగోలుకు సంచుల కొరత లేదని తెలిపారు.

# తడిసిన ధాన్యాన్ని వెంటనే గోదాములకు తరలించాలి

- తాలు, తరుగు పేరుతో ఒక్క కిలో కూడా తరుగు తీయకూడదు
- ధాన్యం తూకం చేసిన వెంటనే రైతులకు ట్రక్ సీట్ ఇవ్వాలి
- రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు


ధాన్యాన్ని పరిశీలిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు, కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వీపనగండ్ల మే29, ప్రభాతవార్త:** వర్షాల వల్ల ధాన్యం తడిసిన నేపథ్యంలో రైతులు అధైర్య పడాల్సిన అవసరం లేదని, స్థానిక తహసీల్దార్ పర్యవేక్షణలో తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసి మిల్లర్లకు తరలించడం జరుగుతుందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు రైతులకు భరోసా ఇచ్చారు. శుక్రవారం మంత్రి జూపల్లి కృష్ణారావు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి వీపనగండ్ల మండల కేంద్రం, లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. గురువారం అర్ధరాత్రి కురిసిన అకాల వర్షాల వల్ల పెద్ద మొత్తంలో వరి ధాన్యం బస్తాలు తడిసిన నేపథ్యంలో వాటిని ఆయన పరిశీలించారు. క్షేత్రస్థాయిలో ఉన్న కొనుగోలు చేసి మహిళా సంఘాలతో మాట్లాడుతూ రైతులకు తూకం చేసిన వెంబడే ట్రక్ సీటు ఇవ్వాలని ఆయన సూచించారు అంతేకాక తూకం చేసేటప్పుడు బస్తాకు 41 కేజీ 300 గ్రాములు చేయాలి అని ఆయన తెలిపారు అయితే ఇక్కడ జరుగుతున్నది 41 కేజీ 500 పెడుతున్నారని ఆ విధంగా చేస్తే మహిళల సంఘాలపై కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఆయన తెలిపారు అదేవిధంగా రైతులతో నేరుగా మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మి అనే మహిళ రైతు కొనుగోలు చేసినటువంటి వరి ధాన్యం బస్తాలు తమవి తడిసిపోయినాయి ఏమి చేయాలి సార్ అని మంత్రి కలెక్టర్ ముందు బోరున విలపించింది దానికి ఆయన మాట్లాడుతూ రైతులు ప్రధానంగా అధైర్య పడవద్దు అని జిల్లాలోని ఇసుక, ఫ్యాక్టరీల కోసం వినియోగించు లారీలన్నింటిని పట్టుకుని ధాన్యం తరలించడానికే తీసుకురావాలని ఆదేశించారు. ముందుగా వీపనగండ్ల, కొనుగోలు కేంద్రాలకు లారీలను అత్యవసరంగా తరలించాలని సూచించారు. తడిచిన ధాన్యాన్ని వెంటనే బాయిల్ మిల్లులకు తరలించాలని ఆదేశించారు.వర్షాల వల్ల ధాన్యం తడిసినప్పటికీ రైతులు అధైర్యపడాల్సిన అవసరం లేదని, జిల్లా అధికారుల పర్యవేక్షణలో తడిసిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లకు తరలిస్తున్నామని మంత్రి వెల్లడించారు. రైతులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. తాలు, తరుగు పేరుతో రైతులను మోసం చేసేందుకు ప్రయత్నం చేస్తే ఎవరిపైనైనా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ విషయంలో మిల్లర్లు జాగ్రత్తగా వ్యవహరించాలని లేదంటే కఠిన చర్యలు తప్పవు అన్నారు. అనంతరం మెహ్రూన్ ఇండస్ట్రీస్ ను సందర్శించిన మంత్రి ధాన్యం అన్లోడింగ్ పై పలు సూచనలు చేశారు. తరుగు పేరుతో రైతులను ఇబ్బందులు పెట్టవద్దని సూచించారు. వీపనగండ్లలో దాన్యం దించుకోవడానికి అనుకూలంగా ఉన్న గోదామును మరమ్మతుల కోసం

-మిగతా4లో..

## వైష్ణవి మృతి అత్యంత బాధాకరం

- జడ్చర్ల పట్టణంలో పట్టపగలు ఘోరం
- మాజీ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి


వైష్ణవి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి

**జడ్చర్ల, మే29, ప్రభాతవార్త:** జడ్చర్ల పట్టణంలో ఇటీవల ప్రేమోన్మాది చేతిలో హత్యకు గురైన వైష్ణవి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి పరామర్శించారు. వైష్ణవి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.వైష్ణవి హత్య ఘటన గురించి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.తీవ్రదుఃఖంలో వున్న వైష్ణవి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. జడ్చర్లలో పట్టపగలే ఇలాంటి హత్యలు జరగడం చాలా దారుణం అన్నారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య, సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిప్రణీల్ చందర్,నాయకులు పిట్టలమురళి, నాగిరెడ్డి, శ్రీకాంత్, ఇమ్ము, శ్రీనివాస్ యాదవ్, దానిష్, కొండల్ తదితరులు ఉన్నారు.

## రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం : ఆర్డీఓ యాదగిరి

**అచ్చంపేట,మే 29 ప్రభాతవార్త :** రైతులు పండించిన ప్రతి గింజలు కొనుగోలు చేసి వ్యవసాయ మార్కెట్ నుండి తరలించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని ఆర్డిఒ యాదగిరి, తహసీల్దార్ సైదులు అన్నారు. శుక్రవారం పట్టణంలో వ్యవసాయ మార్కెట్ యార్డులో వారు రైతులు తెచ్చిన ధాన్యాన్ని పరిశీలించారు. వారు మాట్లాడుతూ రైతులు తెచ్చిన మక్కలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గింజను కొనే వరకు చర్యలు తీసుకుంటుందని సూచించారు. వ్యవసాయ మార్కెట్లో నిలువచేసిన మక్కలను వర్షంనుండి కాపాడడానికి ముందస్తుగా తగు చర్యలు తీసుకున్నామని వారు సూచించారు.ముఖ్యంగా వర్షం నుండి మార్కెట్లో నిర్వహించిన ధాన్యం తడవకుండా ప్రధాన గేటు వద్ద టిప్పర్లతో మొరం పోసి మార్కెట్ యార్డ్ లో ఉన్న మక్క గింజలను వర్షపు నీటి నుండి కాపాడమని పేర్కొన్నారు. మక్కలను తరలించడానికి 80 ట్రాక్టర్లను ఏర్పాటు చేశామని రెండు మూడు రోజుల్లో మార్కెట్లో ఉన్న మక్కలను పూర్తిస్థాయిలో తరలించేందుకు చర్యలు చేపట్టామన్నారు. రైతులు ఎటువంటి ఆందోళన చెందే అవసరము లేదని సూచించారు. కొనుగోలు చేసిన మక్కలను నిలువ చేయడానికి కాటన్ మిల్లులు, ఇతరత్రా ప్రవేటు బిల్డింగ్లను జీకు తీసుకోవడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది,అంజి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఆర్డీఓ యాదగిరి

# రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

- గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్


సమావేశంలో సూచనలు చేస్తున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**గద్వాల మే 29,ప్రభాతవార్త:** జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా అధికారులతోసమన్వయ సమావేశం నిర్వహించి, అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించే వేడుకలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు.ముఖ్యఅతిథిలు ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆహ్వానితులందరికీ ఆహ్వానాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. వేడుకలకు హాజరయ్యే ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలకు అవసరమైన సౌకర్యాలు పకడ్బందీగా కల్పించాలన్నారు. పతాకావిష్కరణ కార్యక్రమంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ముందస్తుగా మాక్ డ్రిల్ నిర్వహించడంతో పాటు పోలీసు గౌరవ వందనం ఏర్పాటు చేయాలని, బందోబస్తు కల్పించాలని పోలీసు అధికారులకు సూచించారు. వేడుకల ప్రాంగణంలో తాగునీరు, పారిశుద్ధ్యఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు.నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.తెలంగాణసంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను వేడుకల్లో ప్రతిబింబించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా వివిధ శాఖల స్టాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. ప్రదర్శన స్టాళ్లను ఆకర్షణీయంగా,వినూత్నంగా ఏర్పాటు చేసిన ఉత్తమ శాఖలకు అవార్డులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల అమలులో విశేష కృషి చేసి ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులు, అధికారులను రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రశంసా పత్రాలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా మండలాలు, గ్రామ స్థాయిలో కూడా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు. జిల్లా,మండల, గ్రామస్థాయిలోని అన్నిప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాలంకరణతో సుందరంగా అలంకరించి పండుగ వాతావరణాన్ని ప్రతిబింబించేలాచర్యలు చేపట్టాలన్నారు. జిల్లాకేంద్రంలోని స్మృతి వనం, పాత బస్టాండ్ వద్ద గల తెలంగాణ పోరాట యోధుల విగ్రహాల వద్ద, సభాస్థలి వేదికలనుపూలతో అందంగా అలంకరించాలన్నారు. వేడుకల ఏర్పాట్లలో ఎక్కడఎలాంటి పొరపాట్లు జరగకుండా విజయ వంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్‌సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు నర్సింగరావు, మధుమోహన్,ఆర్డిఓ శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఏఓ భూపాల్ రెడ్డి, తహసిల్దార్ హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి
- కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**దేవరకద్ర, మే29 ప్రభాతవార్త:** పేటింటి ఆడబిడ్డలకు కళ్యాణ్ లక్ష్మీ, షాదీ ముబారక్,సిఎంఆర్ఎఫ్ రిలీఫ్‌ఫండ్ పథకాలు వరంగా మారాయని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. దేవరకద్ర మండల కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో దేవరకద్ర మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు షాదీ ముబారక్, కళ్యాణ్ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. పేద కుటుంబాల ఆత్మ గౌరవాన్ని పెంపొందించే దిశగా ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. అందులో భాగంగా పేదలకు సొంతింటి కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. అలాగే మహిళా ఆర్థిక సామాజిక భద్రత కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తుందని స్పష్టం చేశారు. కళ్యాణ్ లక్ష్మి షాది ముబారక్ పథకాల ద్వారా పేద కుటుంబాలపై పెళ్లి ఖర్చుల భారం తగ్గి ఆడబిడ్డల భవిష్యత్తుకు భరోసా కలుగుతుందని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మున్సిపల్ చైర్మన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు, ఎంపీడీవో శ్రీనివాసరావు, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, దేవరకద్ర మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి, కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, గోపన్ పల్లి సర్పంచ్ బాల్ రాజ్ , సురేందర్ రెడ్డి, రాంబాబు, బస్వాయి పల్లి సర్పంచ్ శివకుమార్,ఉపసర్పంచ్ గోవర్ధన్, ఫక్రుద్దీన్, విక్రమ్ రెడ్డి,వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.


కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్, లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన దృశ్యం

# విద్యాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- రూ.80 లక్షలతో అరబిందో ఫార్మాసి ఎస్ఆర్ ఆధ్వర్యంలో హరిజనవాడ పాఠశాల నిర్మాణం
- శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్ రెడ్డి
- హాజరైన కలెక్టర్ ఖుష్బూ గుప్తా


పాఠశాల భవనానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్ రెడ్డి

**జడ్చర్ల, మే 29, ప్రభాత వార్త:** విద్యాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని జడ్చర్ల ఎమ్మెల్యే జంగంపల్లి అనిరుధ్‌రెడ్డి అన్నారు. జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని పాత బజార్ బాదేపల్లిలో ఫౌండేషన్ (అరబిందో ఫార్మా) వారి సౌజన్యంతో నిర్మించనున్న హరిజనవాడ ప్రాథమిక పాఠశాల భవనానికి శుక్రవారం కలెక్టర్ కుష్బూ గుప్తాతో పాటు అరబిందో ఫార్మా ప్రతినిధులతో కలిసి జడ్చర్ల శాసనసభ్యుడు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేస్తున్నాయని అన్నారు. హరిజనవాడలో నిర్మించనున్న ఈ నూతన పాఠశాల భవనం విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని ఎమ్మెల్యేహామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, అరబిందో ఫార్మా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## రైస్ మిల్లుల వద్ద ధాన్యం బస్తాల లోడ్లతో..

# రైతుల పడిగాపులు

- తరుగు తీయొద్దంటూ భాను రైస్ మిల్లు వద్ద బీఆర్ఎస్ నేతల ఆందోళన


తడిసిన ధాన్యం కొనాలని డిమాండ్ చేస్తూ భూత్పూర్‌లోని రైస్ మిల్లు వద్ద బీఆర్ఎస్ నాయకుల నిరసన,మిల్లు యాజమాన్యంతో వాగ్వాదం

**భూత్పూర్,మే 29,ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన అకాల వర్షాలకు కల్లాల వద్ద వరి ధాన్యం తడిసి మద్దయినందున రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఓ వైపు ప్రభుత్వం తడిసిన ప్రతి గింజను కొంటామని చెబుతున్నప్పటికి మిల్లర్లు కొనేందుకు సుముఖత వ్యక్తం చేయకపోవడంతో రైతుల్లో ఆందోళన మొదలైంది.తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టి తీసుకొస్తున్నారని,దీంతో అధికశాతం నూకలు వస్తున్నాయని,ప్రభుత్వం కోరినట్లు 67శాతం బియ్యం ఇవ్వలేకపోతున్నామని మిల్లర్లు పేర్కొంటూ ఆవేదన వ్యక్తం

-మిగతా4లో..



వరి ధాన్యం లోడ్‌ను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ మధుమోహన్

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి

**గద్వాల మే29, ప్రభాతవార్త:** ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుమోహన్ అన్నారు. శుక్రవారం ధరూరు మండలం భీంపురం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాలవర్షాలు కురుస్తున్నందున కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబెట్టిన ధాన్యం తడవకుండా టార్పాలిన్ లు కప్పి ఉంచాలన్నారు. కొనుగోలు ప్రక్రియ త్వరగా పూర్తి చేసేందుకు తేమ శాతంను పరిశీలించి ఎప్పటికప్పుడు తూకం చేసి మిల్లులకు తరలించాలని సంబంధిత కేంద్రం ఇన్చార్జీలకు సూచించారు. లారీల కొరత లేకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అదేవిధంగా రైతుల ఖాతాల్లో సకాలంలో డబ్బులు జమ అయ్యేలా ధాన్యం కొనుగోలు చేసిన రోజే ఓపిఎంఎస్ ను ఆన్లైన్లో ఎంటర్ చేయాలని ఆదేశించారు. అలాగే గన్ని సంచులు కొరత లేకుండా చూడాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో ధరూరు తహసిల్దార్ నందిని, కేంద్రం సిబ్బంది, తదితరులున్నారు.

## ప్రభుత్వం అందించే పోషక పదార్థాలు పిల్లలకు అందేలా కృషి చేయాలి

- ఉప్పునుంతల సర్పంచ్ చింతగాళ్ళ శ్రీనివాసులు



**ఉప్పునుంతల, మే 29 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ వారు అందిస్తున్న పోషక పదార్థాలను చిన్నారులకు అందేలా అంగన్‌వాడి కార్యకర్తలు కృషి చేయాలని ఉప్పునుంతల సర్పంచు చింత గాళ్ళ శ్రీనివాసులు సూచించారు. శుక్రవారం మండల కేంద్రమైన ఉప్పునుంతలలో అంగన్వాడి కేంద్రాలలో డబ్ల్యూ డిసిడబ్ల్యూ శాఖ పోషణ్ అభియాన్ ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శుక్రవారం మొదటి 1000 రోజుల బాల్య వికాసకార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడి కార్యకర్తలునిర్వహించిన ఈ కార్యక్రమానికి సర్పంచ్ ముఖ్య అతిథి గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహిళా వారంలో ప్రభుత్వం ఆదేశించిన నిర్దిష్ట కార్యక్రమాలు విజయవంతం చేయాలని ఆయన కోరారు. మాతృసహాయక బృందాలు, గర్భిణీలు, 2సంవత్సరాలలోపు తల్లుల సమావేశం నిర్వహించారు. బాధ్యతాయుతంగా పోషణ, ఆరోగ్యం, వాష్, భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో సర్పంచు చింత గాళ్ళ శ్రీనివాసులుతో పాటు పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, పాత్కుల రామచంద్రయ్య, అంగన్‌వాడి కార్యకర్తలు అప్పోజు పద్మ, భార్గవి, పద్మ, సరస్వతి, వార్డు సభ్యులు బాల్ గౌడ్, గర్భిణీ స్త్రీలు, 2 సంవత్సరాల లోపు పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## జేఆర్ కాంప్లెక్స్ ఎదుట అక్రమ షెడ్లను తొలగించాలి

**మున్సిపల్ అధికారులకు డివైఎఫ్ఐ, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో వినతి**

**అమరచింత మే 29,ప్రభాతవార్త:** అమరచింత మున్సిపల్ కేంద్రంలోని జె ఆర్ కాంప్లెక్స్ ముందర అక్రమంగా వేసుకున్న షెడ్లను తొలగించాలని డిమాండ్ చేస్తూ డివైఎఫ్ఐ, ఏఐవైఎఫ్ ఆధ్వ ర్యంలో శుక్రవారం మున్సిపల్ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా నాయకులు చంటి, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం డి కుతుబ్ మాట్లాడుతూ, జె ఆర్ కాంప్లెక్స్ దుకాణదారులకు అడ్డంగా కొందరు వ్యక్తులు అక్రమంగా షెడ్లను వేసుకుంటున్నారని షెడ్లు వేసుకోవడం వల్ల షాపులలో కొనుగోలు చేసే విక్రయిదారులకు వాహనాలు నిలిపేందుకు ఇబ్బందులు పడుతున్నారని వారు అన్నారు. అలాగే మెయిన్ రోడ్డుకు 10 ఫీట్ల దూరంలో షెడ్లు వేయడం వల్ల ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందనివెంటనే మున్సిపల్ అధికారులు అక్రమంగా వేసుకున్న షెడ్లను తొలగించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోకపోతే డివైఎఫ్ఐ, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.

## తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి : సిపిఎం



రాస్తారోకో చేస్తున్న సిపిఎం నాయకులు, అరెస్టు చేయడానికి సిద్ధంగా ఉన్న పోలీసులు

**వీపనగండ్ల మే 29, ప్రభాతవార్త:** తడిసిన వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి గోదాములకు తరలించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మహబూబ్ పాషా మండల నాయకులు ఆశన్న ఈశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గత రెండు రోజుల నుండి వర్షాలు కురుస్తున్న కారణంగా దానికి ధాన్యం తడిసి పోయి మొలకలు వస్తున్నాయని తక్షణమే కొనుగోలు చేసి గోదాములకు తరలించాలని వారు డిమాండ్ చేశారు. శుక్రవారం గోవర్ధనగిరి గ్రామంలో సిపిఎం పార్టీ నేతలు మరియు రైతులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ ఆందోళన కార్యక్రమంలో మండల నాయకులు ఎం.ఆది, ఆశన్న, నక్క ఈశ్వర్, రవి ప్రసాద్, పెద్ద ఖాజా, వెంకటేశ్వర్‌గౌడ్, రామకృష్ణ, నవీన్, రైతులు అశోక్, మహేష్, కురుమయ్య, కానమోని రాముడు, గోవిందు, రాముడు, ఎల్లయ్య, వెంకటేష్, భగవంత్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలకు నోటుపుస్తకాల పంపిణీ

**-ఎమ్మార్సీ నుంచి స్కూల్స్ పాయింట్స్‌కు పంపిణీ చేసిన అధికారులు**



సిద్దయ్యపల్లి పీఎస్ హెచ్‌ఎం రవి చంచలకు నోటు పుస్తకాలు పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎంఈఓ, సీఆర్పీలు

**భూత్పూర్, మే 29, ప్రభాతవార్త :** మరో పన్నెండ్రోజుల్లో పాఠశాలల పున: ప్రారంభం కానున్న నేపథ్యంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు నోటు పుస్తకాల పంపిణీకి మండల విద్యాధికారిణి ఉషారాణి పర్యవేక్షణలో ఎమ్మార్పీలు, సీఆర్పీలు శుక్రవారం శ్రీకారం చుట్టారు. మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఈ నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు మండల విద్యాధికారిణి ఉషారాణి తెలిపారు. ప్రాథమిక స్థాయిలో ఒకటి నుంచి ఐదో వరకు ఒక్కోవిద్యార్థికి మూడునోటుపుస్తకాలు, ఆరో తరగతివిద్యార్థికి ఒక్కొక్కరికి ఆరు, ఏడు, ఎనిమిది తరగతుల విద్యార్థుల ఒక్కొక్కరికి ఏడు, తొమ్మిది, పది తరగతి విద్యార్థులు ఒక్కొక్కరికి 14నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. తొలిరోజు నాలుగు ప్రాథమిక, నాలుగు మాధ్య మిక, పది ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలకు నోటుపుస్తకాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. పంపిణీ కార్యక్రమంలో ఎంఐఎస్ కోఆర్డినేటర్ ఇంతియాజ్, సీఆర్పీలు తాగూర్, ఇక్రమ్, నాగేంద్రంలు పాల్గొన్నారు.

## రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

**మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్**



**ఉప్పునుంతల, మే 29 ప్రభాతవార్త :** మండలంలో ఉన్న ఫర్టిలైజర్ షాప్ (ట్రేడర్స్) యజమానులు రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్ హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రమైన ఉప్పునుంతల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ( సొసైటీ బ్యాంక్), మన గ్రోమోర్, ఆగ్రో రైతు సేవ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా డీలర్లు రైతులకు నకిలీ విత్తనాలు విక్రయించడం చేయకూడదని హెచ్చరిస్తూ ప్రతి డీలర్ దగ్గర స్టాక్ బోర్డు రిజిస్టర్, బిల్ బుక్కులు, రిజిస్టర్ లో ఉన్నటువంటి స్టాక్ వివరాలను, క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎఓరమేష్ డీలర్లకు సూచిస్తూ రోజువారిగా రికార్డులు నమోదు చేయాలని, స్టాక్ వివరాలను నోటీసు బోర్డుపై ఉంచాలని వివరించారు. మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్‌తో పాటు సింగిల్ విండో సిఇఒ కొత్త రవీందర్ రావు, మన గ్రోమోర్, ఆగ్రో రైతు సేవ కేంద్రాల డీలర్లు యాదయ్య తదితరులు ఉన్నారు.

# నాణ్యత ప్రమాణాలతో ఇండ్ల నిర్మాణం చేపట్టాలి

- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసి గృహప్రవేశాలు చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్



గ్రామస్తులతో వివరాలు సేకరిస్తున్న జిల్లా కలెక్టర్

**బిజినేపల్లి, మే 29 ప్రభాతవార్త:** ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ సూచించారు. పాలెం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ శుక్రవారం ఉదయంసందర్శించి పరిశీలించారు. లబ్ధిదారులు బోనాసి జ్యోతి, శిరీష, గౌరమ్మల ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్, నిర్మాణ పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. మండలంలో ఇళ్లనిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్న కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సమర్థవంతంగా వినియోగించుకొనినాణ్యత ప్రమాణాలతో ఇండ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. నిర్మాణ పనుల్లో ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేద కుటుంబాలకు శాశ్వత నివాస సౌకర్యం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి అర్హ కుటుంబం గౌరవ ప్రదమైన జీవనం గడపడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన గృహ నిర్మాణ యాప్‌లో పొందుపరిచే విషయంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని సంబంధితశాఖ అధికారులను ఆదేశించారు. అంతే కాకుండా గ్రామంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, మౌలిక వసతుల పరిస్థితిని కూడా కలెక్టర్ పరిశీలించారు. గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని, వాటి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట గ్రామసర్పంచ్ బోనాసి రామకృష్ణ ,ఉపసర్పంచ్ శ్రీనివాసులు, ఎంపీడీవో కథలప్ప, డిప్యూటీ తహసిల్దార్ చిక్కుడు రవికుమార్, ఏవో కమల్‌కుమార్, హౌసింగ్‌ఏఈ అంజలి ,ఎంఈఓ తిరుపతయ్య ఇందిరమ్మ కమిటీ సభ్యులు జయకృష్ణ బోనాసి కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందించాలి



ఓటర్ జాబితాపై వీసీలో మాట్లాడుతున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**గద్వాల మే29, ప్రభాతవార్త:** ఓటరు జాబితాను ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా పారదర్శకంగా రూపొందించేందుకు ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్ అన్నారు. ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)పై శుక్రవారం హైదరాబాదు నుంచి అదనపు ముఖ్య ఎన్నికల అధికారి వాసం వెంకటేశ్వర్ రెడ్డి సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తిచేసి అక్టోబర్ 1నఫైనల్ ఎలక్ట్రోరల్ ఓటర్ల జాబితాను ముద్రించి, ప్రకటించాల్సి ఉందన్నారు. ఎన్నుమరేషన్ ఫామ్ లను ఓటర్లకు ఇచ్చిన తర్వాత ప్రతి ఇంటినీ సంబంధిత బిఎల్ఓలు మూడుసార్లు సందర్శించి, వారిచ్చే డిక్లరేషన్ కూడా తీసుకోవాల్సి ఉంటుందన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకం చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. గద్వాల ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి వీసీ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ సరిగ్గా పనిచేయని బిఎల్వోల స్థానంలో కొత్తవారి నియామకం చేపట్టాలన్నారు. సంబంధిత మండలాల తహసీల్దారులు తమ పరిధిలోని సూపర్వైజర్లు, బిఎల్ఓ లతో సమావేశాలు నిర్వహించి ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేసేందుకు కృషి చేయాలన్నారు. ఇప్పటివరకు జోగులాంబ గద్వాలజిల్లాలో 78.52శాతం మ్యాపింగ్ పూర్తయిందని, గద్వాల మండలం లో చాలా తక్కువ మ్యాపింగ్ జరిగినందున వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపుకలెక్టర్ మధుమోహన్, ఆర్డీవో శ్రీనివాసరావు, వివిధ మండలాల తహసిల్దారులు, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చేనేత మగ్గాలను పరిశీలించిన కలెక్టర్



చేనేత మగ్గాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ సిహెచ్ ప్రియాంక

**నారాయణపేట, మే29 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా కేంద్రంలోని గాంధీనగర్ వీధిలో గల చేనేత సహకార సంఘం (లిమిటెడ్) కార్యాలయంలో చేనేత మగ్గాలను జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక పరిశీలించారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులు మగ్గాలపై చీరలను ఏవిధంగా నేస్తున్నారో స్వయంగా పరిశీలించి, వారికి చెల్లిస్తున్న రోజువారీ కూలీ వివరాలను చేనేత జౌళిశాఖ అధికారి బాబును అడిగి తెలుసుకున్నారు మగ్గంపై ఓచేనేత కార్మికురాలు నేస్తున్న నారాయణపేట కాటన్ చీరను కలెక్టర్ పరిశీలించి చేనేత కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని చేనేత సహకార సంఘాలు, కార్మికులకు ప్రభుత్వం ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా జౌళి శాఖ ఏడీ బాబు మాట్లాడుతూనేతన్న పొదుపు, నేతన్న భద్రత, నేతన్న భరోసా



అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్

,క్లస్టర్ డెవలప్మెంట్ స్కీములు, క్యాష్ క్రెడిట్, వ్యక్తిగత రుణాల మాఫీ వంటి పథకాలు చేనేత కార్మికులకు అమలవుతున్నట్లు కలెక్టర్‌కు వివరించారు. అనంతరం నేత కార్మికులు చేతితో నేసిన పేట కాటన్ చీరను జిల్లా కలెక్టర్ కొనుగోలు చేశారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో కోటక్ మహీంద్రా బ్యాంక్ సీఎస్ఆర్ కార్యక్రమం కింద అందించిన కొత్త అంబులెన్స్‌ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోటక్‌మహీంద్రా బ్యాంక్ రీజినల్ హెడ్‌శ్యామల ఘంటసాల, సర్కిల్ మేనేజర్ చందన్ ఫిలిప్, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ సత్య ప్రసాద్, బ్రాంచ్ మేనేజర్ రాఘవేంద్ర గౌడ్ పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను సందర్శించిన రెవెన్యూ అధికారులు



ఉప్పునుంతల కొనుగోలు కేంద్రం వద్ద మాట్లాడుతున్న తహసీల్దార్ అద్దంకి సునీత, ఉప తహసీల్దార్ రమేష్

**ఉప్పునుంతల, మే29 ప్రభాతవార్త:** మండలంలో పిఎసిఎస్, ఐకెపి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ అద్దంకి సునీత, ఉప తహసీల్దార్ రమేష్ లు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఎవరు ఎక్కడ బెంగ పడవలసిన అవసరం లేదని, రైతులు కేంద్రాల వద్దకు తీసుకువచ్చిన ధాన్యాన్ని తూకం పూర్తి చేసిన తర్వాత ప్రభుత్వానికే బాధ్యత ఉంటుందని రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని అందుబాటులోఉన్న బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని తహసీల్దార్ అద్దంకి సునీత వివరించారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యం తరలింపులో కొంత జాప్యం జరిగినా రైతులకు ఎలాంటి నష్టం లేదని, రైతులకు బ్యాంకులో డబ్బులు జమ చేయడం జరుగుతుందని తహసీల్దార్ వివరించారు. గురువారం రాత్రి కురిసిన వర్షాలకు తడిసిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని దీంతో ఎవ్వరికి ఎలాంటి అపోహాలు ఉండకూడదని ఆమె సూచించారు. శుక్రవారం మండలంలోని సదగోడు, మొల్గర, పెద్దాపూర్ లక్ష్మాపూర్, మామిళ్ళపల్లి, ఉప్పరిపల్లి, ఉప్పునుంతల కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. రైతులు అధైర్య పడకూడదని తూకం చేసిన ధాన్యం ఎప్పటికప్పుడు తరలించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆమె రైతులకు వివరించారు. తహసీల్దార్ అద్దంకి సునీత, ఉప తహసీల్దార్ రమేష్, జిపిఓలు ఆంజనేయులు, రాము, ఉమాదేవి, శంకర్, కొనుగోలు కేంద్రాల ఐకెపి, పిఎసిఎస్ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు. అన్ని కేంద్రాలకు లారీలను తరలింపుఐకెపి, పిఎసిఎస్‌వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు లారీలను పంపించడం జరిగిందని, తూకం చేయని వరి ధాన్యాన్ని రైతులు భద్రపరచుకోవాలని, తరచుగా కురుస్తున్న వర్షాలకు కొనుగోలు కేంద్రాల వద్ద కవర్లనుకప్పుకొని వరిధాన్యాన్ని కాపాడుకోవాలని తహసీల్దార్ అద్దంకి సునీత, ఉప తహసీల్దార్ రమేష్‌లు సూచించారు. కొరటికల్, కంసానిపల్లి, వెల్టూర్, పెనిమిళ్ళ కేంద్రాల్లోతూకం చేసిన వరి ధాన్యం తరలించనున్నట్లు వారు సూచించారు.

# మహిళ హత్య కేసులో విడిన మిస్టరీ

**ప్రియుడే హత్య చేసినట్లు వెల్లడించిన పోలీసులు**



వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పి శ్రీనివాస్

**బిజినేపల్లి మే29 ప్రభాతవార్త:** మండలంలోని ఖానాపూర్ శివారులో సోమవారం రాత్రి జరిగిన హత్య కేసును పోలీసులు ఛేదించారు. మృతురాలి ప్రియుడు మరో మహిళ హంతకులుగా తేల్చి, నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు డి.ఎస్.పి బుర్రి శ్రీనివాస్ వెల్లడించారు. ఖానాపూర్ గ్రామానికి చెంది తాపీ మేస్త్రీ సంకి రాములు 2012 లో అదే గ్రామానికి చెందిన మొగుతల్ల పార్వతమ్మ(46)తో వివాహేతర సంబంధం ఏర్పరచుకున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో పార్వతమ్మ భర్త చంద్రయ్య వివాహేతర సంబంధానికి అడ్డుగా వస్తున్నాడని 2016లో పార్వతమ్మ రాములుతో కలిసి భర్తను హత్య చేసి జైలుకు వెళ్లినట్లు తెలిపారు. బెయిల్ పై విడుదలైన ఇరువురు తిరిగి సహజీవనాన్ని కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. ఈ క్రమంలో భర్తకు దూరంగా ఉంటున్న ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన దోకూరి లక్ష్మీ అనే మహిళతో రాములు వివాహేతర సంబంధం పెట్టుకున్నట్లు వివరించారు. ఈ విషయం కాస్త పార్వతమ్మకు తెలిసి తరచూ రాములుతో గొడవపడుతూ ఉండేది అని డీఎస్పీ తెలిపారు. ఎలాగైనా పార్వతమ్మను అడ్డు తొలగించుకోవాలని ఈనెల 25 న పార్వతమ్మకు మోతాదుకు మించి మద్యం తాగించి పక్కనే ఉన్న కర్రతో తల పై కొట్టి కత్తితో గొంతు కోసినట్లు వెల్లడించారు. హత్య విషయాన్ని రాములు లక్ష్మికి ఫోన్ చేసి చెప్పడంతో ఆమె ఘటన స్థలానికి వెళ్లింది. లక్ష్మిమృతురాలు పార్వతమ్మ కాళ్ల మెట్టెలు, చెవికి ఉన్న బంగారం, తన మొబైల్ ఫోన్ తీసుకొని అక్కడ నుంచి నాగర్‌కర్నూల్‌లోని హౌసింగ్ బోర్డ్‌లోని అద్దె ఇంటికి వెళ్ళినట్లు తెలిపారు. రక్తపు మరకలు అంటిన బట్టలు మార్చుకొని తిరిగి ఖానాపూర్ శివారులోని ఘటనా స్థలానికి వెళ్లి మొక్కజొన్న చెత్తలో మృతదేహాన్ని వేసి కాల్చినట్లు తమ విచారణలో తేలిందన్నారు. పొలంయజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసి నిందితులు రాములు, లక్ష్మిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ సమావేశంలో సిఐ అశోక్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డలకు వరం కళ్యాణలక్ష్మి

- దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి



లబ్ధిదారులతో ఎమ్మెల్యే జీఎంఆర్

**చిన్నచింతకుంట, మే 29 ప్రభాతవార్త:** పేదింటి ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు వరం లాంటివని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ధమగ్నాపూర్‌లో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలు పెళ్లిళ్ల చేయాలంటే ఎంతో అవస్థలు పడుతుంటారని కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల వల్ల వారికి భరోసా లభిస్తుందన్నారు. అన్ని వర్గాల సంక్షేమంకై ప్రజా ప్రభుత్వం అంకితభావంతో పని చేస్తుందని ఆయన తెలిపారు. ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. జూన్ 2న కొత్త పింఛన్లకై రేవంత్ రెడ్డి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. 15 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులతోపాటు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ రెడ్డి, నెల్లికొండి వెంకటేష్, వట్టెంశివకుమార్, ఎస్‌వెంకటేష్, సర్పంచులు ఆంజనేయులు, ఈశ్వర్ సింగ్, గోపాల్, భీమన్న గౌడ్ ,సుకన్య ఆయా గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వర్షపు నీరు కాలనీలో చేరకుండా శాశ్వత చర్యలు : సర్పంచు శ్రీనివాసులు



**ఉప్పునుంతల, మే29 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉప్పునుంతల చెన్నమ్మకుంట కాలనీలోవర్షపు నీరు ఇళ్లల్లోకి చేరకుండా శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు ఉప్పు నుంతల సర్పంచు చింతగాళ్ళ శ్రీనివాసులు కాలనీ వాసులకు భరోసా కల్పించారు. గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి చెన్నమ్మ కుంట సమీపంలో ఉన్న ఎస్సీ కాలనీ వాసుల ఇళ్ళ కు నీరు చేరుకోవడంతో సర్పంచ్ కాలనీ లో పర్యటించి శాశ్వతంగా వర్షపు నీరు నిలవకుండా వెళ్లిపోయే మార్గాలను పరిశీలించారు. ఈ కాలనీలో శాశ్వతంగా వర్షపునీరు ఎప్పటికప్పుడుదిగువ ప్రాంతానికి వెళ్లిపోయేలా కృషి చేస్తామని కాలనీ వాసులకు హామీ ఇస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పరిశీలించిన వాటిలో సర్పంచు చింతగాళ్ళశ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, పాత్కులరామచంద్రయ్య, వెంకటయ్య, కాలనీ వాసులు ఉన్నారు.

## బీసీ జాగృతి సేన జిల్లా అధ్యక్షులుగా జెనిగెల శేఖర్ యాదవ్



నియామక పత్రం అందజేస్తున్న ఆర్. కృష్ణయ్య


**రాజాపూర్, మే29 ప్రభాతవార్త :** రాజాపూర్ మండలం ఈద్గాన్ పల్లి గ్రామ వాసి జెనిగల శేఖర్ యాదవ్ ను బీసీ జాగృతి సేన మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ శుక్రవారం ఇందుకు సంబంధించిన నియామక పత్రాన్ని బీసీ దళపతి, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ లు అందజేశారు. ఈ సందర్భంగా శేఖర్ యాదవ్ మాట్లాడుతూ బీసీ జాగృతి సేన జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన బీసీ దళపతి ఆర్ కృష్ణయ్య, బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్‌లకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా గ్రామ, మండల కమిటీల నిర్మాణం పూర్తి చేసి గ్రామాలలో బీసీ చైతన్య సదస్సులు నిర్వహిస్తామని, చట్టసభలలో రిజర్వేషన్‌ల సాధనే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ జాగృతి సేన రాష్ట్రఉపాధ్యక్షడు వెంకటేష్‌యాదవ్, జడ్చర్ల మండల అధ్యక్షులు గొడుగు నర్సిములు, గంగపుత్ర వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై ధాన్యం ఆర బెట్టడం నిషేధం

**ఉప్పునుంతల, మే 29 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆదేశాల మేరకు మండలంలో రైతులు ప్రధాన రహదారుల గుండా మక్కలు, వరి ధాన్యం ఆర బెట్టడం నిషేధమని ఎస్సై పి.మహేష్ హెచ్చరించారు. రోడ్లపై ధాన్యం ఆరబెట్టడం , నిల్వలు ఉంచడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు అధికంగా ఉన్నాయని, రోడ్లపై ధాన్యం ఆరబెట్టిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అదే విధంగా రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని రోడ్లపై ధాన్యం ఆరబెట్టడం కానీ నిలువ ఉంచడం చేసినవారి వివరాలను వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఏర్పడిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై మండల ప్రజలకు సూచించారు.

## యాదవ సంఘం జడ్చర్ల అధ్యక్షుడిగా జి. విశ్వేశ్వర్ యాదవ్

**జడ్చర్ల, మే29, ప్రభాతవార్త:** యాదవ సంఘం జడ్చర్ల మున్సిపాలిటీ అధ్యక్షుడిగా సీనియర్ న్యాయవాది జి. విశ్వేశ్వర్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు యాదవ సంఘము సభ్యులు తెలిపారు. బుధవారం జడ్చర్ల చంద్ర గార్డెన్‌లో నిర్వహించిన యాదవ మహాసభలో ఈ ఎన్నికలు నిర్వహించినట్లు తెలిపారు. ఉపాధ్యక్షులుగా సోమయ్య యాదవ్, షాగా శ్రీనివాస్ యాదవ్, సాలెకుల నర్సింహా యాదవ్, ప్రధాన కార్యదర్శి గా చాటమోని రమేష్‌యాదవ్, కోశాధికారిగా కుంభం కృష్ణ యాదవ్, ఆరుగురు కార్యదర్శులు, ముగ్గురు గౌరవ సలహాదారులతో పాటు పదిహేను మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు విశ్వేశ్వర్ యాదవ్ మాట్లాడుతూ యాదవ సంఘము అభివృద్ధి కొరకు తాను అన్నివిధాలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాజకీయంగా యాదవులు ఎదిగేలా అభివృద్ధి చెందాలని, మున్సిపాలిటీ పరిధిలో ఎవ్వరికి ఎటువంటి ఇబ్బంది కలిగినా తన దృష్టికి తీసుకు వస్తే వెంటనే స్పందించి సమస్య పరిష్కారం దిశగా ప్రయత్నం చేస్తానన్నారు.



జి. విశ్వేశ్వర్ యాదవ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

# పిల్లల భవిష్యత్తుకు తొలి వెయ్యి రోజులు కీలకం

### సిడిపిఒ దమయంతి



మాట్లాడుతున్న సిడిపిఓ దమయంతి

**లింగాల,మే 29,ప్రభాతవార్త:** మొదటి 1000 రోజులు పిల్లల జీవితంలో ఎంతో కీలకమని సిడిపిఓ దమయంతి అన్నారు. 99 రోజుల ప్రణాళిక ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం కొత్త కుంటపల్లి గ్రామంలో గర్భం దాల్చిన రోజు నుండి బిడ్డ పుట్టిన తర్వాత రెండేళ్ల వరకు ఉన్న మొదటి 1000 రోజుల ప్రాముఖ్యతపై స్పష్టమైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిడిపివో దమయంతి మాట్లాడుతూ గర్భం నుండి రెండవ సంవత్సరం వరకు పోషకాహారం, ఆరోగ్య పరీక్షలు, తల్లిపాలు ముఖ్యమని వివరించారు. మొదటి వెయ్యి రోజులు ప్రతి శిశువుకి తల్లికి జీవితంలో ఇవి ఎంతో ముఖ్యమైన రోజులని అన్నారు. ప్రతి ఒక్కరికి మొదటి 1000 రోజుల పై అవగాహనఉండాలని సూచించారు.ఈ దశలో తల్లి శిశువు సరైన పోషణ ఎంతో కీలకమని వివరించారు. ప్రసవం అయినప్పటి నుంచి ఆరు నెలల వరకు కేవలం తల్లి పాలే ఇవ్వాలని, ఆరు నెలల నుంచి పిల్లలకు రెండు సంవత్సరాల వరకు తల్లిపాలతో పాటు అదనపు ఆహారము బాలామృతం తినిపిస్తూ అన్ని రకాల ఆహార పదార్థాలను అలవాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిడిపివో దమయంతి, సూపర్‌వైజర్ పావని, కోఆర్డినేటర్ పార్వతీ, అంగన్‌వాడీ టీచర్లు అరుణ శ్రీలత, కవిత,ఆశా వర్కర్ రాధా తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబానికి అండగా ఉంటా..

**రానున్న కాలంలో వనపర్తి నియోజకవర్గంలో ఒక్క పూరి గుడిసె లేకుండా ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తాం : ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**వనపర్తి ప్రతినిధి,మే29, ప్రభాతవార్త:** వనపర్తి నియోజకవర్గంలో ప్రతి నిరుపేద కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని స్థానిక శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక దాచే లక్ష్మయ్య ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన మహిళా వారోత్సవాల కార్యక్రమంలో మహిళలకు బ్యాంకు లింకేజీ చెక్కుల పంపిణీ, ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమంలో శాసన సభ్యులు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికై అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్ర మాలు అమలు చేస్తుందని తెలిపారు.డిసెంబర్ 7 2023న ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే మొదటగా రాష్ట్రంలోని మహిళలంద "రికీ ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం చేసేందుకు మొదటి సంతకం చేసిందన్నారు.జిల్లాలో రూ.207 కోట్ల వ్యయంతో 500 పడకల ఆసుపత్రి మంజూరు చేసినట్లు చెప్పారు.ఐ.టి. టవర్, పాలిటెక్నిక్ కళాశాల భవనానికి పూర్వ వైభవం తీసుకు రావడానికి రూ.10



మహిళా సంఘాల సభ్యులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే



సమావేశానికి హాజరైన మహిళలు

కోట్లు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు.పట్టణంలో రూ.70 కోట్ల వ్యయంతో సి.సి రోడ్లు వేయడం జరిగిందని, మరో రూ.30 కోట్ల నిధులు మంజూరుకు ప్రతిపాదనలు పంపించినట్లు వివరించారు. ఇందిరమ్మ గృహ ప్రవేశానికి తన స్వంత డబ్బులతో లబ్ధిదారులకు పట్టు బట్టలు పెట్టీ గృహ ప్రవేశం చేయిస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే మహిళలకు సూపర్ మార్కెట్, రైస్ మిల్లు, గోదాములు నిర్మించుకునేవిధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హామీ ఇచ్చారు. కోటి మంది మహిళలకు కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా మహిళా సంఘాల సభ్యులకు రూ. 3.40 కోట్ల బ్యాంక్ లింకేజ్ చెక్కును, మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు.కార్యక్రమంలో వనపర్తి జిల్లా స్థానిక సంస్థల కలెక్టర్ కిమ్యానాయక్, మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కదిరి రాములు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య,వనపర్తి మున్సిపల్ కౌన్సిలర్లు, ఎన్‌ఎస్‌యుఐ అనుబంధ సంఘాల నాయకులు, మహిళల యువకులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బడిబాటపై పాటల సిడి ఆవిష్కరణ



సిడి ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ఖుష్బూ గుప్తా

**మహబూబ్‌నగర్, మే 29, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో ఉన్న వనరులు, నాణ్యత విద్యార్థుల నమోదు విద్యా ప్రమాణాలు, సౌకర్యాలు నాణ్యమైన ఉపాధ్యాయులు, విద్య, స్పోర్ట్స్, గేమ్స్ వ్యాయామం, యోగ తదితర సాంస్కృతిక కార్యక్రమాలు అన్నింటని తెలుపుతూ ప్రభుత్వ ఉపాధ్యాయుడు తిరుమల నాగేంద్ర కుమార్ రచించిన సీడీని కలెక్టర్ కుష్బు గుప్త చేతుల మీదుగా శుక్రవారం ఆవిష్కరించారు.కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, గెజిటెడ్ ప్రధానో పాధ్యాయుల సంఘ రాష్ట్రగౌరవఅధ్యక్షుడు పి.మురళీకృష్ణ, రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్తు రాష్ట్రఅధ్యక్షుడు ఎంఎన్ విజయకుమార్ పాల్గొన్నారు. సందర్భంగా కలెక్టర్ రచయితను అభినందించారు.

## సమ్మర్ క్యాంపు క్రీడాకారులకు స్పోర్ట్స్ యూనిఫాం అందజేత



క్రీడాకారులకు స్పోర్ట్స్ యూనిఫాం అందజేత

**రాజాపూర్, మే 29 ప్రభాతవార్త :** రాజాపూర్ మండల కేంద్రంలో మహబూబ్‌నగర్ ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాజాపూర్ హైస్కూల్‌లో సమ్మర్‌క్యాంపు క్రీడాకారులకి స్పోర్ట్స్ యూనిఫాం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాజాపూర్ స్కూల్ జిహెచ్‌ఎం ఇబ్రహీం రాజాపూర్ మండల ఫుట్బాల్ అసోసియేషన్ అధ్యక్షులు బంగారి వెంకటేష్, అసోసియేషన్ సభ్యులు శ్రీనివాసులు, శ్రీహరి,మొయిన్ మోజెస్ పీడీ రాములు,కోచ్ ప్రకాష్ బిఎస్పీ మండల అధ్యక్షులు కాకరకాయల యాదగిరి, నాయకులు శ్రీశైలం అనిల్ కుమార్ ఇతరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బంగారి వెంకటేష్ మాట్లాడుతూ క్రీడాకారులు మంచి క్రమశిక్షణ కలిగి వుండాలని మానసికంగా శరీరకంగా దృఢంగా ఉంటారని ఫుట్బాల్ గేమ్ అనేది మెంటల్‌గా ఫీజికల్‌గా చాలా బలంగా తయారవుతారని మీరు ఆటను ఇష్టపడి ఆడి మరింత ముందుకు జిల్లా రాష్ట్ర,నేషనల్ స్థాయిలోరాణించాలని మంచి ప్రతిభ కనబరిస్తే అన్ని విధాలుగారాజాపూర్ మండలనాయకులు మేమందరం కూడా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని విద్యార్థులు ప్రస్తుత క్రమంలో మొబైల్ టీవీఫోన్లకు ఎక్కువగా టైంఇస్తు న్నారని ఇలాంటి సమయంలో విద్యార్థులు అందరూ క్రమం తప్ప కుండా వ్యాయామంచేసి చదువుతోపాటు క్రీడలలో రాణించినప్పుడే భవిష్యత్తులో ఎదుగుదలకు మంచి అవకాశాలు ఉంటాయని తెలిపారు.

## పెద్దమందడి తహసీల్దార్‌కు డిఆర్‌ఓగా పదోన్నతి

### నేడు రిలీవ్ కానున్న తహసీల్దార్ పాండు నాయక్

**పెద్దమందడి, మే 29 ప్రభాతవార్త:** పెద్దమందడి మండల తహసిల్దార్ పాండు నాయక్‌కు డిఆర్‌ఓగా పదోన్నతి లభించింది. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కొంతమంది తహసిల్దారులకు జిల్లా రెవెన్యూ అధికారులుగా డిఆర్ఓ పదోన్నతులు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు వనపర్తి జిల్లా నుంచి పెద్దమందడి తహసిల్దార్ పాండు నాయక్ నాగర్ కర్నూల్ జిల్లాకు బదిలీ చేస్తూ పదోన్నతి కల్పించింది. కాగా ఆయన ప్రతి నిత్యం జడ్చర్ల నుండి పెద్దమందడికి రాకపోకలు సాగిస్తున్నప్పటికీ నిర్దేశించిన సమయం కంటే ముందే ఆఫీసుకు వచ్చి విధుల్లో చేరడం ఆయన వైనం. విధుల పట్ల అంకిత భావంతో పనిచేసే పాండు నాయక్ శనివారం బదిలీపై రిలీవ్ అవుతూ వెళ్తుండడంతో కార్యాలయ సిబ్బంది ప్రజా ప్రతినిధులు జర్నలిస్టులు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**పెద్దమందడి, మే 29 ప్రభాతవార్త :** మండల పరిధిలోని జంగంపల్లి గ్రామానికి చెందిన జమ్మిచెట్టు శాంతయ్య మృతి చెందడంతో విషయం తెలుసుకున్న అజయ్ రామచంద్ర సీనియర్ డిఆర్‌ఏఎస్ శ్రీనివాస్ రెడ్డి మృతుని కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపి రూ. 5 వవేల ఆర్థిక సాయం చేశారు.వారితో పాటు టిఆర్‌ఎస్ నాయకులు వీరపాగ సత్యం, నక్క కృష్ణ యాదవ్, వార్డు సభ్యులు శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనిలో 100% పని చేయాలి

**రేవల్లి, మే 29 ప్రభాతవార్త:** రేవల్లి మండల పరిధిలోని నాగపూర్ గ్రామంలో ఎంపీడీవో కీర్తన ఆధ్వర్యంలో పంచాయతీ సెక్రెటరీ ఉమా, నాగపూర్ సర్పంచ్ అంజలి శ్రీశైలం ఉపాధి హామీ పనులను పరిశీలించడం జరిగింది. సర్పంచ్ అంజలి మాట్లాడుతూ పని జరిగే ప్రదేశానికి వెళ్లి పరిశీలించడం జరిగింది. ప్రతి ఒక్కరూ విధిగా మినిమం మ్యాన్ డేస్ వినియోగించుకోవాలని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలోఅశ్వినిరామచందర్, వార్డు మెంబర్లు ఒగ్గుపరశురాములు,గౌల్ల పరశురాములు బెని రాము, ఉపాధి హామీ పనిలో ఎక్కువమంది పాల్గొనాలని చెప్పి గ్రామంలో వీధి వీధిలో జనాలను కలిసి వారికి వివరించడం జరిగింది.

## అచ్చంపేట వ్యవసాయ మార్కెట్లో రైతులను మోసం చేస్తున్న దళారు వ్యవస్థ

- బిఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోకల మనోహర్

**అచ్చంపేట, మే,29 ప్రభాతవార్త:** వ్యవసాయ మార్కెట్ లో దళారు వ్యవస్థ రైతులను మోసం చూస్తోందని బిఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోకల మనోహర్ విమర్శించారు. రాత్రి కురిసిన అకాల వర్షానికి అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో తడిసిన ధాన్యాన్ని పరిశీలించి, మార్కెట్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని కోరుతూ అచ్చంపేట మండల తహసిల్దార్ సైదులుకి వినతిపత్రాన్ని బిఆర్‌ఎస్ పార్టీ నాయకులతో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ పార్టీ నేడు అధికారంలోకి వచ్చాక రైతులను అనేక ఇబ్బందులకు గురి చేస్తుందని, ఇప్పటికైనా రైతులకు న్యాయం చేయకపోతే బిఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కి 20 రోజుల క్రితం వచ్చిన ధాన్యాన్ని కూడా కొనకపోవడం దుర్మార్గమని, ధాన్యాన్ని కొనలేక రైతులు అనేక అవస్థలు పడుతున్నారని తెలిపారు.ఇప్పటికైనా ప్రభుత్వం గానీ, అధికారులు కానీ స్పందించి మార్కెట్ యార్డులో ఉన్న ధాన్యం, తడిసిన ధాన్యాన్ని కూడా వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ తులసిరాం, మండల పార్టీ అధ్యక్షులు పర్వతాలు, మాజీ కౌన్సిలర్ రమేష్ రావు,పార్టీ సీనియర్ నాయకులు అమినోద్దీన్, నాయకులు బెల్లి బాలరాజు, పర్వతాలు, సుల్తాన్, రాజేష్, నర్సింహా, సోషల్ మీడియా ఇంచార్జ్ పిల్లి బాలరాజు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మహబూబ్‌నగర్ జిల్లాలో మంత్రులు ఉత్తమ్, జూపల్లి పర్యటన

- ◆ రూ. 32.05 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న అజిలాపూర్ ఎత్తిపోతల పనులకు శంకుస్థాపన
- ◆ ఉమ్మడి జిల్లాల ధాన్యం కొనుగోళ్లపై ఐడీఓసీలో ఉన్నత స్థాయి సమీక్ష

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే,29 ప్రభాతవార్త:** నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నేడు శనివారం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో విస్తృతంగాపర్యటించనున్నారు.ఈ పర్యటనలో భాగంగా దేవరకద్ర నియోజకవర్గంలో కీలకమైన సాగునీటి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయడంతో పాటు, ఉమ్మడ జిల్లా పరిధిలోధాన్యంకొనుగోళ్ల తీరుపైఅధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించనున్నారు.

**పర్యటన షెడ్యూల్:** మధ్యాహ్నం 3 గంటలకు దేవరకద్ర మండలం అజిలాపూర్ గ్రామంలో రూ.32.05 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన అజిలాపూర్ ఎత్తిపోతల పథకానికి మంత్రులు భూమిపూజ చేస్తారు.

**ధాన్యం సేకరణపై సమీక్ష:** శంకుస్థాపన అనంతరం మంత్రులు నేరుగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ (ఐడీఓసీ) భవనానికి చేరుకుంటారు. మధ్యాహ్నం 3:50 గంటల నుంచి సాయంత్రం 5:00గంటల వరకుఉమ్మడి జిల్లా పరిధిలోని ఐదు జిల్లాల (మహబూబ్‌నగర్, నారాయణపేట, నాగర్‌కర్నూల్, గద్వాల, వనపర్తి) వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై కలెక్టర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులతో విస్తృతంగా సమీక్షిస్తారు. కొనుగోళ్లలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, మిల్లింగ్ ప్రక్రియ, గిడ్డంగుల లభ్యతపై దిశానిర్దేశం చేయనున్నారు.

**క్షేత్రస్థాయి పరిశీలన:** సమీక్షా సమావేశం ముగిసిన అనంతరం సాయంత్రం 5:00 గంటల నుంచి రాత్రి 7:00 గంటల వరకు జిల్లాలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ప్రభుత్వ గోదాములు, రైస్‌మిల్లులనుమంత్రులుక్షేత్రస్థాయిలో పరిశీలిస్తారు.రైతులు,మిల్లుయజమానులతో మాట్లాడతారు.

## కాంగ్రెస్ సీనియర్ నేతకు సతీవియోగం

### -శ్రద్ధాంజలి ఘటించిన ఎమ్మెల్యే జీఎంఆర్

**భూత్పూర్,మే 29,ప్రభాతవార్త:** భూత్పూర్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నారాయణగౌడ్ సతీమణి కళావతమ్మ శుక్రవారం అనారోగ్య కారణాల వల్ల మృతిచెందగా,విషయం తెల్సుకున్న దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూధన్‌రెడ్డి హుటాహుటిన కరివెన గ్రామానికి వెళ్లి కళావతమ్మ భౌతక కాయానికి పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.కాంగ్రెస్ నేత నారాయణగౌడ్‌కు ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని,విచారాన్ని వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే జీఎంఆర్ వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,భట్టుపల్లి సర్పంచి లక్ష్మమ్మ రఘుపతిరెడ్డి,కొప్పెట సర్పంచి మాసగౌడ్,పోతులమడుగు సర్పంచి ఆనంద్‌రెడ్డి,భట్టుపల్లి తండా ఏవీఆర్ కాలనీ సర్పంచి తారు నాయక్ ఇతర నాయకులు తిరుపతిరెడ్డి,చందు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన నల్లమల జర్నలిస్టులు

**అచ్చంపేట, మే 29 ప్రభాతవార్త:** నల్లమల ప్రాంత జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం ద్వారా తెలియజేశారు. అచ్చంపేట ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ సూచన మేరకు శుక్రవారం హైదరాబాద్ సచివాలయంలోని మంత్రి చాంబర్‌లో కలిసి తమ సమస్యలను వివరించారు.ఈ సందర్భంగా నల్లమల జర్నలిస్టులకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాతో పాటు హైదరాబాద్ వరకు ఉచిత బస్సు పాస్ సౌకర్యాన్ని విస్తరించాలని కోరారు. అలాగే అమ్రాబాద్ మండలంలోని మన్ననూర్,బ్రహ్మగిరి కేంద్రాలకు అక్రిడేషన్ కార్డుల పునరుద్ధరణ కోసం ఆన్‌లైన్ సెంటర్లను ఏర్పాటు చేయాలని, నియోజకవర్గ కేంద్రాల్లో గతం నుంచి కొనసాగుతున్న ఆర్‌సీ ఇన్‌చార్జి అక్రిడేషన్ కార్డులను యథావిధిగా కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. మన్ననూర్ ఐటిడిఏ కేంద్రానికి ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారంఅక్రిడేషన్లు మంజూరు చేయాలని, పత్రికల సర్క్యులేషన్‌కు సంబంధించిన 2.50 లక్షల నిబంధనను సడలించాలని కూడా మంత్రిని కోరారు. ఈ మేరకు అచ్చంపేట ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ అందించినసిఫారసు లేఖను మంత్రికి సమర్పించారు. వినతిపై స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమస్యలను సానుకూలంగా పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చించి త్వరలో నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం జర్నలిస్టు ప్రతినిధులు ఐఅండ్‌పీఆర్ కార్యాలయంలో జాయింట్ డైరెక్టర్ జగన్‌ను కలిసి నల్లమల జర్నలిస్టుల సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా మన్ననూర్, బ్రహ్మగిరి కేంద్రాలకు అక్రిడేషన్ కార్డుల మంజూరుకు సంబంధించిన ప్రక్రియ పూర్తయ్యిందని, శనివారంలోగా ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తీసుకువస్తామని జాయింట్ డైరెక్టర్ తెలిపారు. మన్ననూర్, బ్రహ్మగిరి కేంద్రాలకు అక్రిడేషన్ కార్డుల పునరుద్ధరణకు సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి, జర్నలిస్టు సంఘాల నాయకత్వానికి నల్లమల జర్నలిస్టులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తమ సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించి సిఫారసు లేఖ అందించిన అచ్చంపేట ఎమ్మెల్యే డా. వంశీకృష్ణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంఘం రాష్ట్ర నాయకులు చందు నాయక్, నల్లమల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొండయ్య, ప్రకాష్, లక్ష్మీపతి, బాలస్వామి, కర్నాటి శ్రీనివాసులు, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



మంత్రిని కలిసిన జర్నలిస్టులు

## విత్తనాలు, ఎరువుల విక్రయాల్లో పారదర్శకత తప్పనిసరి

- వ్యవసాయ అధికారి ప్రవీణ్ కుమార్

**మద్దూరు, మే29 ప్రభాతవార్త:** మద్దూర్ మండలంలో విత్తనాలు, ఎరువుల డీలర్లతో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ఎ. ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు మాత్రమే విక్రయించాలని సూచించారు. ప్రతి కొనుగోలుకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని, విక్రయాల్లో పూర్తి పారదర్శకత పాటించాలని ఆదేశించారు.అధిక ధరలకు విక్రయాలు చేయడం, నకిలీ విత్తనాలు సరఫరా చేయడం, నిల్వలను దాచిపెట్టడం వంటి అక్రమాలు గుర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమైతే కేసులు నమోదు చేసి డీలర్ల లైసెన్సులు రద్దు చేసే వరకు వెనుకాడబోమన్నారు. అలాగే పంట అవశేషాలను కాల్చివేయడం వల్ల భూసారం తగ్గడంతో పాటు గాలి కాలుష్యం పెరుగుతుందని తెలిపారు. స్టబుల్ బర్నింగ్ కారణంగా కలిగే నష్టాలపై రైతుల్లో అవగాహన పెంచేందుకు ప్రతి ఎరువుల దుకాణం వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని డీలర్లకు సూచించారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారి ప్రవీణ్ కుమార్

# మైనర్ల డ్రైవింగ్.. పోలీస్ వార్నింగ్..

### ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్

**మహబూబ్‌నగర్, మే 29 ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ డి.జానకీ ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ పట్టణంలో మైనర్ డ్రైవింగ్ నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వాహనాలు నడుపుతున్న మైనర్లను గుర్తించి, వారి తల్లిదండ్రులతో సహా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం వలన జరిగే ప్రమాదాలు, చట్టపరమైన చర్యలు, ప్రాణాపాయ పరిస్థితుల గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, మైనర్ డ్రైవింగ్ అనేది చాలా ప్రమాదకరమైందని, చిన్న వయస్సులో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు సంభవించి ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అలాగే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, హెల్మెట్ ధారణ, సీట్‌బెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ వంటి నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. ప్రజల సహకారంతో మహబూబ్‌నగర్‌ను ఆక్సిడెంట్ ఫ్రీమహబూబ్‌నగర్"గా తీర్చిదిద్దాలని పోలీసులు ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సబ్ ఇన్‌స్పెక్టర్ భాస్కర్ రెడ్డి, ఇతర ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



మైనర్లకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్న దృశ్యం

# ప్రజల సహకారంతోనే డ్రగ్స్ నిర్మూలన సాధ్యం

- ఎస్ఐ వెంకటేశ్వర్లు

**నారాయణపేట, మే 29 ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ డా. వినీత్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా మత్తు పదార్థాల నిర్మూలన కోసం ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయని నారాయణపేట ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో ఈగల్ ఫోర్స్ టీంతో కలిసి ప్రత్యేక శిక్షణ పొందిన నార్కోటిక్స్ స్నైపర్ పోలీసు జాగిలం "విక్కి" సహాయంతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు ఆయన వెల్లడించారు. బస్టాండ్ పరిసర ప్రాంతాలు,పాన్ షాపులు, రెస్టారెంట్లు, అనుమానాస్పద ప్రదేశాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. మత్తు పదార్థాల రవాణా,నిల్వ, విక్రయాలు మరియు వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు జిల్లా పోలీసులు పకడ్బందీ చర్యలు చేపడుతున్నారని ఎస్ఐ పేర్కొన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచిస్తూ, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు సమాజాన్ని నాశనం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎవరైనా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను వినియోగిస్తున్నా, విక్రయిస్తున్నా లేదా రవాణా చేస్తున్నా వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1908 లేదా డయల్100కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ తనిఖీల్లో నార్కోటిక్స్ స్నైపర్ డాగ్ విక్కి, డాగ్ హ్యాండ్లర్ పీసీ పరమేశ్, ఈగల్ ఫోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




పోలీస్ జాగిలంతో తనిఖీలు చేస్తున్న పోలీస్ సిబ్బంది

## ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య

**నవాబుపేట, మే29 ప్రభాతవార్త:** క్రషర్‌లో కార్మికుడిగా పని చేస్తున్న యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన దరిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని మోరంబావి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన పందుగనరేష్ (30) గురువారం రాత్రి తమ వ్యవసాయ పొలంలోని వేప చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నరేష్ ఫరూక్‌నగర్ మండలం ఎలికట్ట సమీపంలోని క్రషర్ మిషన్లో కార్మికుడిగా పని చేసేవాడు. యధావిధిగా గురువారం ఎలికట్టకు వెళ్లి విధులకు హాజరై తిరిగి సాయంత్రం 7 గంటలకు విధులు ముగించుకుని ఇంటికి వచ్చిన నరేష్, పొలం వద్దకు వెళ్లి గేదెల పాలు పితికి మిల్క్ సెంటర్లో పోశాడు. అనంతరం రాత్రి 8:30 గంటల ప్రాంతంలో తిరిగి పొలానికి వెళ్లి, అక్కడే పశువులను కట్టే తాడుతో వేపచెట్టుకు ఉరివేసుకున్నాడు. రాత్రి 9:30 గంటల సమయంలో అటుగా వెళ్లిన అతని పెదనాన్న కొడుకుపందుగ సాయిరాం మృతదేహాన్ని గుర్తించికుటుంబ సభ్యులకు సమాచారంఅందించాడు. నరేష్ ఆత్మహత్యకు గల కారణాలు తెలియకపోవడంతో తీవ్ర దిగ్భ్రాంతికి గురైన తల్లి పెంటమ్మ శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు జరిపి తమ కుమారుడి మృతికిగల కారణాలువెలికితీయాలని పెంటమ్మ పోలీసులను కోరింది. ఆమె ఫిర్యాదు మేరకు నరేష్ మృతికి సంబంధించి కేసునమోదుచేసిదర్యాప్తుచేపడుతున్నట్లుఎఎస్సై జనార్ధన్ తెలిపారు.

## మక్తల్ నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన పి. రాజు



**మక్తల్ టౌన్, మే 29 ప్రభాతవార్త:** మక్తల్ పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా ఎస్ఐ పి రాజు బాధ్యతలు స్వీకరించారు. ఇతను ఇంతకుముందు దామరగిద్ద ఎస్సైగా బాధ్యతలు నిర్వహించి మక్తల్ ఎస్సైగా బదిలీ అయ్యారు. ఇప్పటివరకు మక్తల్ ఎస్సైగా విధులు నిర్వహించిన భాగ్యలక్ష్మి రెడ్డి జిల్లా ఎస్పీ కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై పి.రాజు జిల్లా ఎస్పీ డా. వినీత్‌ని ఎస్పీ కార్యాలయంలో పూల మొక్క అందించి మర్యా దపూర్వకంగా కలిశారు. ఎస్పీనూతన ఎస్సైకి శుభాకాంక్షలు తెలియజేసి, మండల ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్సైరాజు మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ స్నేహపూర్వక పోలీసింగ్ అమలు చేస్తామని పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి సమస్యలైనా నేరుగాపోలీస్ స్టేషన్‌కు వచ్చి తెలియజేయాలని సూచించారు. గ్రామాల్లోఅక్రమ కార్యకలాపాలు, మత్తు పదార్థాల వినియోగం, పేకాట, గంజాయి రవాణా, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని తెలిపారు. మహిళల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, యువత చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ తెలిపారు.

## పేట, కొల్లాపూర్, సోమశిలకు బస్సు సర్వీస్ ప్రారంభం

**నారాయణపేట, మే 29 ప్రభాతవార్త:** నారాయణపేట నుండి కొల్లాపూర్ – సోమశిల వరకు కొత్త పల్లె వెలుగు బస్సు సర్వీసును ప్రారంభించినట్లు నారాయణపేట డిపో మేనేజర్ లావణ్య తెలిపారు. ఈ బస్సు సర్వీసుతో నారాయణపేట, మరికల్, ఆత్మకూర్, వనపర్తి, కొల్లాపూర్ ప్రాంత ప్రజలకు ప్రయాణ సౌకర్యం మరింత మెరుగుపడనుంది. ఈ బస్సు నారాయణపేట నుండి మరికల్, ఆత్మకూర్, వనపర్తి, పాన్గల్ మీదుగా కొల్లాపూర్ – సోమశిల వరకు నడపబడుతుంది బస్సు ప్రతిరోజూ ఉదయం 8 గంటలకు నారాయణపేట నుండి బయలుదేరి మధ్యాహ్నం 1:20 గంటలకు సోమశిలకు చేరుకుంటుంది తిరుగు ప్రయాణంలో సోమశిల నుండి మధ్యాహ్నం 1:50 గంటలకు బయలుదేరి రాత్రి 7:10 గంటలకు నారాయణపేటకు చేరుకుంటుంది. ఈ సర్వీసు ద్వారా విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు మరియు సాధారణ ప్రయాణికులకుప్రయోజనం కలుగుతుందని అధికారులు పేర్కొన్నారు. నారాయణపేట, మరికల్, ఆత్మకూర్, వనపర్తి, కొల్లాపూర్ మరియు పరిసర ప్రాంత ప్రజలు ఈ బస్సు సౌకర్యాన్ని వినియోగించుకోవాలని డిపో మేనేజర్ తెలిపారు.



వేసవి శిక్షణా ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ ఉషారాణి

## 15 పాఠశాలల్లో వేసవి శిక్షణా శిబిరాలు

■ భూత్పూర్ జెడ్పీహెచ్ఎస్‌లో వేసవి ముగింపు శిక్షణా శిబిరంలో పాల్గొన్న ఎంఈఓ

**భూత్పూర్, మే 29, ప్రభాతవార్త:** గడిచిన ముప్పదిమూడు రోజులుగా పాఠశాలలో రోజుకో వినూత్న కార్యక్రమంతో విద్యార్థులకు వేసవి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమంలో మండల విద్యాధికారిణి ఉషారాణి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. ఈ సందర్భంగా ఎంఈఓ ఉషారాణి మాట్లాడుతూ మండలంలో దాదాపు 15పాఠశాలల్లో ఈ వేసవి శిక్షణా శిబిరాలు నిర్వహించి విద్యార్థులకు వివిధ అంశాలలో అవగాహన కల్పించారని పేర్కొన్నారు. ఈ వేసవి శిక్షణా కార్యక్రమాల్లో దాదాపుగా 600మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ పరంగా నిర్వహించిన సంకల్ప సిద్ధి పేరిట ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారని పేర్కొన్నారు.

## పొలాల్లో పంటల వ్యర్థాలను కాల్చవద్దు

■ మండల వ్యవసాయ అధికారి కృష్ణయ్య

**అచ్చంపేట, మే, 29 ప్రభాతవార్త:** వ్యవసాయ పొలాల్లో పంటల వ్యర్థాలను కాల్చవద్దని అచ్చంపేట మండల వ్యవసాయ అధికారి కృష్ణయ్య అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రైతులకు కొన్ని సూచనలు చేశారు. వ్యవసాయ పొలంలో పంటలు కోసిన తర్వాత దాని వ్యర్థాలను మక్క జొన్న, పత్తి, వరి, జొన్న, కందులు, ఏదైనా పంట దాని మొదలు కాల్చడం చేయకండి అని రైతులకు సూచించారు. వ్యవసాయ భూముల్లో వ్యర్థాలను అలా చేయడం వల్ల మట్టిలో భూసారం దెబ్బతింటుంది. ఇతర పొలాల వారికి ఇబ్బందులు కలుగుతాయని అన్నారు. పంటలను మట్టిలో నాగళ్లతో దున్నితే పొలానికి బలం చేకూరుతుందన్నారు.

## అచ్చంపేటలో భారీ వర్షం

**అచ్చంపేట, మే, 29 ప్రభాతవార్త:** అచ్చంపేట పట్టణంలో గురువారం రాత్రి భారీ వర్షం కురిసిందని తహశీల్దార్ సైదులు సూచించారు. ఆయన మాట్లాడుతూ పట్టణంలో గురువారం రాత్రి 7 సెం. మీ.5 మి.మీ.లు వర్షపాతం నమోదైందని ఇది భారీ వర్షం అని తెలిపారు. ఈ భారీ వర్షానికి వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులు తెచ్చిన మక్కలను వర్షం నుండి కాపాడడానికి ముందస్తుగా తగు జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు.

## బాలానగర్ నూతన ఎస్సైగా నరేందర్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

**బాలానగర్, మే 29 ప్రభాతవార్త:** బాలానగర్ నూతన ఎస్సైగా నరేందర్ రెడ్డి శుక్రవారం బాధ్య తలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండల ప్రజలకు ఎల్లవేళలాఅందుబాటులో ఉంటూ, శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. మండలంలో అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మండల ప్రజలుతమకు సహకరించి సమాచారం అందిస్తే నేరాల నియంత్రణ మరింత సమర్థవంతంగా జరుగు తుందని అన్నారు.

## మండల కేంద్రంలో పోలీస్ జాగిలం హల్‌చల్

**నవాబుపేట, మే 29 ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న మాదక ద్రవ్యాలు అమ్మకాలు నిల్వ స్థావరా లను క్షుణ్ణంగా పరిశీలించేందుకు రంగంలోకి దిగిన ప్రత్యేక పోలీసు జాగిలం శుక్రవారం నవాబ్‌పేట మండల కేంద్రంలోని పలు వ్యాపార సముదాయాల్లో తిరుగుతూ సర్వత్రాఉత్కంఠను రేపింది. గుట్కా, మాదకద్ర వ్యాలు, నిషేధిత మత్తు పదార్థాలు ఉన్న ప్రాంతాలను రహస్య ప్రాంతాలను సునాయాసంగా గుర్తించి లోగుట్టు రట్టు చేసే జాగిలము నవాబుపేటలో ప్రత్యక్షం కావడంతో బ్లాక్‌మార్కెట్ వ్యాపారులకు గుండెల్లో రైళ్లు పరిగె త్తాయి. పలుచోట్ల గుట్కా ఇతర పదార్థాలు జాగిలం గుర్తించినట్లు తెలిసింది. మండల కేంద్రంలో వ్యాపారులు గంజాయి గుట్కాలాంటి మత్తు పదార్థాలను అమ్మిన, షాపులలో వాటి ఆచూకీ లభించిన కఠిన చర్యలు ఉంటాయని నవాబుపేట ఇంచార్జ్ ఎస్సై కృష్ణఅన్నారు. మాదకద్రవ్యాల విషయంలో ఎవరైనా అనుమానాస్పదంగా మాదకద్రవ్యాలను, మత్తు పదార్థాలను విక్రయించినట్లు తెలిసిన పోలీసులకు సమాచారం ఇవ్వాలని మండల పోలీసు అధికారులు ఈ సందర్భంగా తెలియజేశారు.

## గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో ప్రతిభ కనబరిచిన అభివర్షిని తేజ

**పెబ్బేరు, మే 29 ప్రభాతవార్త:** కీబోర్డ్ పై స్వరాలు పలికించి గిన్నిస్ వరల్డ్ రికార్డుల్లో నలవాల అభివర్శిని తేజ ప్రతిభ చాటింది. ఐదు నెలల పాటు ఆన్లైన్ కీబోర్డ్ ప్లేయింగ్ క్లాసులో శిక్షణ పొందిది. పెబ్బేరు పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు (టీవీ5 రిపోర్టర్) నలవాల విజయ్ రాణి దంపతులు చదువుతోపాటు వివిధ రంగాలలోరాణించాలనే ఉద్దేశంతో అందించిన ప్రోత్సాహంతోఈ ప్రతిభచాటింది. ఫిబ్రవరి 2న హైదరా బాదులోని జురాస్టియన్ క్లబ్‌లో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో సామూ హిక కీ బోర్డు ప్లే కార్యక్రమం జరిగింది. సుమారు 22 దేశాల నుంచి 2000 మందికీ బోర్డు వాయిద్య కారులు పాల్గొని గంట పాటు నిర్విరామంగా కీ బోర్డులో సరళ స్వరాలుప్లే చేసి స్వరాగాలు పలికించడంతో 777 మంది ఎంపిక య్యారు. ఇందులో నలవాల అభివర్శిని తేజచోటు దక్కించుకుంది. శుక్రవారం హైదరాబాద్ గచ్చిబౌలి విక్టరీ ఆడిటోరియంలో ఏర్పాటుచేసిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో హల్లెల్ మ్యూజిక్ స్కూల్ వ్యవస్థాపకులు అగస్టిన్ దండగి చేతుల మీదగా మెడల్స్ సర్టిఫికెటును పొందారు. అభి వర్షిని తేజ ప్రస్తుతం స్థానిక మాస్టర్ మైండ్స్ ఒలంపియాడ్ హై స్కూల్లో 9వ తరగతి చదువుతుంది. ఈ అవార్డును ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వారి తాతయ్య కీ"శే" నలవాల కర్రెన్నకు అంకితం ఇస్తున్నట్టు తెలిపారు.

## సాయినగర్ కాలనీలో ఇందిరమ్మ చీరల పంపిణీ

**అచ్చంపేట, మే, 29 ప్రభాతవార్త :** మహిళా మహిళల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని మాజీ కౌన్సిలర్ సుంకరి నిర్మల బాలరాజు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో చీరల పంపిణీ చెయ్యడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని గుర్తు చేశారు. శుక్రవారం పట్టణంలో రెండవ వార్డు సాయినగర్‌లో ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చెయ్యడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు మదాసు రాజు, సుంకరి లింగం, కాలని మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి



**వెల్దండ, మే 29 ప్రభాతవార్త:** మహిళా సంఘాల ద్వారా మహిళలు స్వయం సమృద్ధితో ఆర్థికంగా ఎదిగేందుకు ఎంతో తోడ్పాటునందిస్తుందని ఎంపీడీఓ కృష్ణయ్య తెలిపారు. మండల కేంద్రంలోని మహిళా సమైక్య భవనంలో ప్రజాపాలనా ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏపీఎం జయమాలిని, ఎంపీడీవో కృష్ణయ్య, ఎస్‌బీఐ బ్యాంకు మేనేజర్ దేవేందర్, పవర్ ఫీల్డ్ ఆఫీసర్ ఉదయ్, మహిళా సంఘ సభ్యులకు రుణాల చెక్కులనుఅందజేశారు. అందజేసిన రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ సీసీలు కిష్టమ్మ, గెలవలమ్మ, రాములయ్య, సిబ్బంది పాండు, అరుణ్, కుమార్, అంజమ్మ, వివోలు పాల్గొన్నారు.

# ధన్వాడ మండలంలో డీజిల్ కొరత

◆ సాగు పనులు స్తంభించడంతో రైతుల ఆవేదన
◆ బంకుల్లో డీజిల్ లభ్యత లేక నిలిచిపోయిన ట్రాక్టర్లు
◆ నారాయణపేటకు వెళ్లి క్యూల్లో రైతుల కష్టాలు





ధన్వాడ బంకులో డీజిల్ లేక వెలవెల బోయిన పెట్రోల్ బంకు
నారాయణపేట బంకులో డీజిల్ కోసం రైతులు

**ధన్వాడ, మే 29 ప్రభాతవార్త:** ధన్వాడ మండలంలో డీజిల్ కొరత తీవ్రరూపం దాల్చడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఖరీఫ్ పంటల సాగు ప్రారంభ సమయం దగ్గరపడుతున్నప్పటికీ, పొలాలు దున్నేందుకు అవసరమైన డీజిల్అందుబాటులో లేకపోవడంతో వ్యవ సాయ పనులు నిలిచిపోయాయి. ధన్వాడతో పాటు పరిసర గ్రామాలైన మరికల్, జక్లేర్ ఉట్కూరు ప్రాంతాల్లోని పెట్రోల్ బంకుల్లో డీజిల్ పూర్తి గా లేకపోవడం లేదా చాలా పరిమితంగా ఇవ్వడం రైతులను ఆందోళ నకు గురి చేస్తోంది. ట్రాక్టర్లు సిద్ధంగాఉన్నా, డీజిల్ లేక పనులు చేయ లేని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో రైతులు డబ్బులు చేతిలో పట్టు కుని నారాయణపేటకు వెళ్లిఅక్కడ కూడా గంటలతరబడి క్యూల్లో నిల బడి డీజిల్ తెచ్చుకోవాల్సి వస్తోంది. అక్కడ కూడాసరిపడా డీజిల్ లభించకపోవడంతో మరింత ఇబ్బందులుఎదుర్కొంటున్నారు. డీజిల్ కొరత కారణంగా సాగుపనులు ఆలస్యమవుతున్నాయని, దీని ప్రభావం పంటల దిగుబడిపైపడే ప్రమాదంఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**డీజిల్ దొరకడం లేదు : వై రాజు, నారాయణపేట జిల్లా వ్యవసాయ రైతుకూలీ సంఘం నాయకులు**



డబ్బులు ఉన్నా డీజిల్ దొరకడం లేదు. ఒక రోజు పని మూడు రోజులు పడుతోంది. సమయానికి పొలాలు దున్నుకోలేకపోతే పంటలు ఆలస్యంఅవుతాయి. ప్రభుత్వంవెంటనే స్పందించి డీజిల్ సరఫరా చేయాలి" అని కోరారు.

**పంటలు వేయడానికి ఇది ముఖ్యమైన సమయం : సి.వి. రమేష్, రైతు**



ఉట్కూరు మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన రైతు సి.వి. రమేష్ మాట్లాడుతూ పంటలు వేయడానికి ఇది ముఖ్యమైన సమయం. కానీ డీజిల్ లేక ట్రాక్టర్ పెట్టలేకపోతున్నాం. బంకుల్లో డీజిల్ లేక నారాయణపేటకు వెళ్లి క్యూలో నిలబడాల్సి వస్తోంది. ఇలా ఉంటే మా వ్యవసాయం ఎలా సాగుతుంది?" అని ఆవేదన వ్యక్తం చేశారు.

**అధికారులకు రైతుల విజ్ఞప్తి:** ధన్వాడ మండలంలోని అన్ని పెట్రోల్ బంకుల్లో తక్షణమే డీజిల్ సరఫరా పెంచి రైతులకు అందుబాటులో ఉంచాలని రైతులు ప్రభుత్వాన్ని, ఆయిల్ కంపెనీలను కోరుతున్నారు. వ్యవసాయం ఆధారంగా జీవించే ఈ ప్రాంతంలో డీజిల్ కొరత త్వరగా నివారించకపోతే రైతులు తీవ్ర నష్టాలను చవిచూడాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

◆ మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా




మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే29, ప్రభాతవార్త:** జూన్ 2న నిర్వహించనున్న రాష్ట్ర అవతరణదినోత్సవాన్ని పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా అధికారుల సమావేశంలో రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లు, కార్యక్రమాలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి ఆమె దిశానిర్దేశం చేశారు. కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో నిర్వహించే జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమానికి సంబంధించిన, పోలీస్ భద్రత, సీటింగ్ ఏర్పాట్లను, నీటి వసతి, నీడ కోసం టెంట్ల ఏర్పాటు, తదితర విషయాలను పోలీస్, రెవెన్యూ డివిజన్ అధికారి, పరిపాలన అధికారి, మహబూబ్‌నగర్ తహసీల్దార్, మున్సిపల్ శాఖ అధికారులు పరస్పర సమన్వయంతో ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జాతీయ పతాక ఆవిష్కరణకు ముందుగా ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ సమీపంలోని అమరవీరుల స్థూపం వద్ద గార్డ్ ఆఫ్ హానర్ కార్యక్రమం ఉంటుందని అన్నారు. దానికి సంబంధించి స్తూపం అలంకరణ చేయడంతో పాటు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచేలా చూడాలని మున్సిపల్, ఆర్అండ్‌బి శాఖ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పాల్గొనే విద్యార్థులు, ప్రజలకు తాగునీరు, నీడ సదుపాయాలు కల్పించాలని, వైద్య శాఖ అధికారులు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర అవతరణ ఉత్సవాల సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల కార్యక్రమాలను ప్రజలకు వివరించేలా స్టాళ్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగాచేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించే ప్రత్యేక ప్రజాపాలన స్టాల్‌ను ఏర్పాటు చేయాలని తెలిపారు. అదనంగా డిఆర్‌డిఓ, జిల్లా సంక్షేమ శాఖ, ఆరోగ్య శాఖ, పోలీస్ శాఖ, విద్యుత్ శాఖల ఆధ్వర్యంలో ఐదు ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఉద్యానవన శాఖ అధికారులు కలెక్టర్ కార్యాలయ పరిసరాల్లోని లాన్‌లను, చెట్లను సుందరంగా తీర్చిదిద్దాలని సూచించారు. కలెక్టర్ కార్యాలయంతో పాటు అన్ని స్వతంత్ర ప్రభుత్వ కార్యాలయాలు, ఆర్టీసీ బస్టాండ్ తదితర ప్రదేశాల్లో రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరణలు చేసి ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారురాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించాలని, అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా కార్యక్రమాలకు హాజరుకావాలని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జెఎల్‌బి హరిప్రియ, అడిషనల్ ఎస్పీ సురేష్ కుమార్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# దేవరకద్ర మున్సిపాలిటీ అభివృద్ధికి సమన్వయంతో పని చేయండి

◆ దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూదన్ రెడ్డి
◆ నూతన కో ఆప్షన్ సభ్యుల్ని సన్మానించిన ఎమ్మెల్యే జిఎంఆర్, చైర్మన్ దమయంతి



నూతన కో ఆప్షన్ సభ్యుల్ని సన్మానించిన ఎమ్మెల్యే జిఎంఆర్, మున్సిపల్ చైర్మన్ దమయంతి

**దేవరకద్ర, మే 29 ప్రభాతవార్త:** దేవరకద్ర మున్సిపాలిటీకి కొత్తగా ఎన్నికైన కో ఆప్షన్ సభ్యులు, చైర్మన్ ,వైస్ చైర్మన్ లతో కలిసి సమన్వయంతో మున్సిపాలిటీ అభివృద్ధికి పాటుపడాలని దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) అన్నారు. శుక్రవారం దేవరకద్ర మున్సిపాలిటీలో చైర్మన్ దమయంతి అధ్యక్షతన జరిగిన నలుగురు నూతన కో ఆప్షన్ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవానికి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ దేవరకద్ర మున్సిపాలిటీకి ఇప్పుడున్న చైర్మన్ దమయంతి గోవర్ధన్‌రెడ్డి, వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి, కౌన్సిలర్లతో పాటు శుక్రవారంఎంపికైన నూతన కోఆప్షన్ సభ్యులు ఉమ్మి గారి విజయమ్మ, కూసురి ఆంజనేయులు, లియాకత్ అలీ, అప్జల్ బేగంలు, చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లతో కలిసి సమిష్టిగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నీటి వనరుల పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత

◆ రైతులకు ఉపయోగపడేలా చెరువు పనులు
◆ ఉపాధి హామీ పనులను పరిశీలించిన కలెక్టర్

**బిజినేపల్లి, మే 29 ప్రభాతవార్త:** గ్రామీణ నీటి వనరుల పరిరక్షణలో ఉపాధి హామీ పనులు కీలకం అని, రైతాంగానికి ఉపయోగపడేలా చెరువు పనులు పూర్తి చేయాలి అని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ సూచించారు. మండల కేంద్రంలోని కానుగల కుంట చెరువులో కొనసాగుతున్న పూడికతీత ఉపాధి హామీ పనులను జిల్లా కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఉపాధి హామీ పథకం పనులను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో నీటివనరుల పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. చెరువులో జరుగుతున్న పనుల పురోగతి, పనుల్లో పాల్గొంటున్న కూలీల సంఖ్య, రోజు వారీ పనితీరు గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. చెరువుపూడిక తొలగింపు పనులునాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని, పనులను వేగవంతంగా పూర్తి చేసి రైతులకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కూలీలతో మాట్లాడిన కలెక్టర్, ప్రభుత్వం అమలు చేస్తున్న ఉపాధి హామీ పథకం ద్వారా వారికికలుగుతున్న ప్రయోజనాలపై ఆరాతీశారు. పనులకు హాజరవుతున్న ప్రతి కార్మికుడికి సమయానికి వేతనాలు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. అలాగే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని కూలీలకు తాగునీరు, నీడ, ప్రథమ చికిత్స వంటి కనీస సౌకర్యాలుతప్పనిసరిగా కల్పించాలని తెలిపారు. చెరువుల పూడిక తీత ద్వారా భూగర్భ జలాల మట్టాలు పెరగడంతో పాటు సాగునీటి నిల్వ సామర్థం మెరుగుపడుతుందని, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయాభివృద్ధికి ఉపాధి హామీ పనులు కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనులను పారదర్శకంగా నిర్వహించి ప్రజలకు మేలు చేకూర్చాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట సర్పంచ్ మిద్దె ఇందిర రాములు, ఉప సర్పంచ్ మహేష్ యాదవ్, ఎంపీడీవో కథలప్ప, డిప్యూటీ తహసిల్దార్ చిక్కుడు రవి కుమార్, ఏఓ కమల్ కుమార్, ఎంపీఓ విశాల్, ఏపీఓ మల్లికార్జున్, ఉపాధిహామీ సిబ్బంది కూలీలు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

## పొగాకు కంపెనీ యజమాన్యంపై చర్యలు తీసుకోండి

**అయిజ మే 29, ప్రభాతవార్త:** అయిజ మండల పరిసర ప్రాంత రైతులతోపాటు గట్టు మండల రైతులతో అగ్రిమెంట్ చేసుకున్న పొగాకు కంపెనీ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని బిజెపి రాష్ట్ర నాయకులు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో పొగాకు రైతులు శుక్రవారం స్థానిక ఎస్సై మల్లేష్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ గత సెప్టెంబర్ మాసంలో విజయవాడ చిలకలూరిపేటకు చెందిన ఒక పెద్ద వ్యాపారి పొగాకు కంపెనీ ద్వారా అయిజ, గట్టు మండలంకర్ణాటక ప్రాంతాల రైతులతో పొగాకు సంబంధించి ఒప్పందం జరిగింది. ఒప్పందంలో భాగంగా వి ఎస్ టి కంపెనీ కంటే రెండు వేల రూపాయలు కింటానికి ఎక్కువ ఇస్తామని చెప్పి నేరుగా రైతుల దగ్గరకు వచ్చి వారికి సంబంధించిన పొగాకు 28 వేల రూపాయలు చెల్లిస్తామని ఒప్పందం చేసుకున్నారు. అయితే ఇప్పుడు మాత్రం సరైన విధంగా పొగాకు కొనకుండా కింటాల్‌పై 5000,6000 తగ్గించి తీసుకుంటామని అంతేకాకుండా సరుకులు 30 మాత్రమే తీసుకుంటామని మిగతా పొగాకు రిటర్న్ తీసుకువెళ్లాలని రైతులను ముప్పతిప్పులు పెడుతున్నారని వాపోయారు. ఈ ప్రాంతంలో సుమారు 500 ఎకరాల్లో పొగాకు సాగు చేశామని ఒక ఎకరానికి లక్ష 80 వేల రూపాయలు వస్తాయని కంపెనీ వారి ఆశ చూపారని ఇప్పుడు మాత్రం సగం కూడా వచ్చేటట్లు లేదని అన్నారు. రైతుల పక్షాన మేము నిలబడి పోరాటం చేస్తామని కంపెనీ ఒప్పందం ప్రకారం రైతుల నుండి పొగాకు విక్రయించకపోతే కంపెనీయజమానిని వదిలే ప్రసక్తే లేదని బిజెపి నాయకులు రామచంద్ర రెడ్డి హెచ్చరించారు. కార్యక్రమంలో బిజెపి ఐజ మండల అధ్యక్షులు గోపాలకృష్ణతూముకుంటఅంజి, లక్ష్మన్న, పెద్ద శివలింగన్న, సోమేష్ కృష్ణా, పెద్ద సంఖ్యలో పొగాకు రైతులు పాల్గొన్నారు.

## దేవరకద్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి

కరిసేలా బీరప్ప స్వామి, ఎల్లమ్మ తల్లి, బండారు మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**దేవరకద్ర, మే 29 ప్రభాతవార్త:** దేవరకద్ర మండల కేంద్రంలో కరిసెల ఎల్లమ్మ తల్లి, బీరప్ప స్వామి బండారు మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి హాజరై, గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి, స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం గ్రామ ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో ఆధ్యాత్మిక వేడుకలు, సామాజిక ఐక్యతను పెంపొందిస్తున్నాయని అన్నారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ఉత్సవ కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ బీరప్ప, మున్సిపల్ వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి, జెక్కి, వెంకటేష్, జీనుగురాళ్ల సాయిలు, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చిద్విలాస్ రాఘవకు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పరామర్శ



చిద్విలాస్ రాఘవను పరామర్శించిన ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

**జడ్చర్ల, మే29, ప్రభాతవార్త:** అనారోగ్యానికి గురై కోలుకుంటున్న జడ్చర్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వి.కృష్ణ కుమారుడు చిద్విలాస్ రాఘవను స్థానిక ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. పట్టణంలోని కృష్ణ నివాసానికి చేరుకున్న ఆయన చిద్విలాస్ ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని ఆయన సూచించారు. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నందున కొన్ని నెలల పాటు మరింత జాగ్రత్తగా ఉంటూ ఆరోగ్యంగా ఎదగాలని, భవిష్యత్తులో మంచి ఉన్నత విద్యావంతుడు కావాలని ఆయన ఆకాంక్షించారు. కృష్ణ సతీమణి శ్రీదేవికి ధైర్యం చెప్పారు. పరామర్శించిన వారిలో పీఏసీఎస్ చైర్మన్ సుదర్శన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బి.రవిశంకర్, అశోక్ యాదవ్, ఎస్సీ సెల్ నాయకుడు యాదయ్య, వంశిచారి, ధృవబాదిమి, కుమ్మరి రాజు, చైతన్య చౌహాన్ అనీల్ కుమారెడ్డిలు ఉన్నారు.

ఇప్ప టీ తాగిన ఎమ్మెల్యే... పరామర్శకు వచ్చిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి కృష్ణ గృహంలో ఇప్ప టీ తాగారు. ఇప్పపూలు, గిరిజనుల సంక్షేమం కోసం అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే ఇప్ప పూలతో చేసిన టీ తాగి ఆరోగ్య ప్రయోజనాలున్న ఇప్ప టీని అందరు అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## తడిసిన ధాన్యాన్ని వెంటనే గోదాములకు తరలించాలి

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్, జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, తహసిల్దార్ కాజా మైనద్దీన్ నాగర్ కర్నూల్ పర్యాటక శాఖ ప్రతినిధి కల్వరాల్ల నరసింహ ప్రజాప్రతినిధులు, వీపనగండ్ల సర్పంచ్ మీసాల పార్వతమ్మ ఉపసర్పంచ్ బాలపీరు నాయకులు రవీందర్ రెడ్డి వీపనగండ్ల మాజీ సర్పంచ్ గోదాల బీరయ్య యాదవ్ మహేష్ నాయుడు సోషల్ మీడియా ఇన్చార్జి మునిగొండ గోపి తదితరులు మంత్రి వెంట ఉన్నారు.

## రైస్ మిల్లుల వద్ద ధాన్యం బస్తాల లోడ్లతో.. రైతుల పడిగాపులు

(మొదటి పేజీ తరువాయి)

చేస్తుండడంతోఈ దుస్థితి నెలకొంది. శుక్రవారం భూత్పూర్ పట్టణ కేంద్రానికి సమీపంలోని భాను రైస్ మిల్లు వద్ద రైతులు తమ ధాన్యపు బస్తాల లోడ్లతో వాహనాలలో తరలివచ్చారు. భూత్పూర్ మండలంలోని తాటపర్తి, మద్దిగట్ల, భట్టుపల్లి గ్రామాలకుచెందిన రైతుల వందలాది వరి ధాన్యపు బస్తాలతో రైస్ మిల్లుకు వచ్చారు. తాటిపర్తి గ్రామానికి చెందిన ఇద్దరు రైతులు పండించిన 480బస్తాలు, 160బస్తాలు తీసుకురాగా, క్వింటాల్‌కు 19కిలోలు తరుగు తీస్తామని చెప్పడంతో మిల్లు వద్ద కొంతసేపు ఉద్రిక్తత నెలకొంది. క్వింటాల్‌కు 19కిలోల తరుగు తీస్తున్నారని తెలిసిన బీఆర్ఎస్ భూత్పూర్ మండల పార్టీ అధ్యక్షుడు సత్తూర్ బస్వరాజ్‌గౌడ్‌నేతృత్వంలో బీఆర్ఎస్ నాయకులు సత్తూర్ నారాయణ గౌడ్, టి మురళీధర్‌గౌడ్, తూము శ్రీనివాస్‌రెడ్డి, మొల్గర నర్సింహులుగౌడ్ పార్టీ కార్యకర్తలు ఒక్కసారిగా రైస్‌మిల్లుకు తరలివచ్చారు. మిల్లులో పనిచేసేగుమాస్తాతో కొంతసేపువాగ్వాదానికి దిగారు. విషయం తెల్సుకున్న డీటీఇక్కడికి చేరుకోవడంతో పరిస్థితి సద్దుమణిగింది. క్వింటాల్‌కు 19కిలోలు కాకుండా5కిలోల తరుగుతీస్తామని మిల్లు యజమాని రైతులకుసర్దిచెప్పడంతో శుక్రవారం కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగింది.

## ఇసుక తరలిస్తున్న డీసీఎంను పట్టుకున్న ఎస్ఐ

**మూసాపేట్, మే 29 ప్రభాతవార్త :** మండలంలోని కొమిరెడ్డిపల్లి గ్రామ పెద్ద వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు మినీ డీసీఎంలను శుక్రవారం తెల్లవారుజామున పోలీస్ సిబ్బంది డీసీఎంలను పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ వేణు రెండు డీసీఎంలపై కేసు నమోదు చేశారు. పెద్దవాగు చుట్టుపక్క గ్రామాల వాహన యజమానులతో మాట్లాడుతూ అక్రమ ఇసుక తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సూచించారు.

## ధాన్యం బస్తాలను మిల్లులకు వెంటనే తరలించాలి

**మదనాపురం, మే 29 ప్రభాతవార్త :** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు వంగూరు రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి కలిశారు. ఈ సందర్భంగా మండల వివిధ గ్రామాల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల రైతుల ఇబ్బందులు కలెక్టర్ వివరించారు. అజ్జకొల్లు గ్రామాల్లో తూకమైన 80,000 బస్తాలను వెంటనే రైస్ మిల్లర్లు తరలించాలని కలెక్టర్‌ను కోరారు. ఎక్కడ ధాన్యం అక్కడే ఉండిపోయిందని వాటిని వెంటనే అధికారులకు ఆదేశించి రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు. కలెక్టర్ స్పందిస్తూ రెండు, మూడు రోజుల్లో వరి కొనుగోలు దగ్గరికి వచ్చి సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారని బిజెపి నాయకులు తెలిపారు. అకాల వర్షానికి తరిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలుచేయాలని, వరి ధాన్యం విక్రయించిన రైతులకు వెంటనే డబ్బులు ఖాతాలో జమ చేయాలని కోరారు. రాష్ట్ర బిజెపి కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు అధ్యక్షుడు కృష్ణ యాదవ్, మక్తల్ అసెంబ్లీ కో కన్వీనర్ రేజింతల శ్రీనివాస్, కర్కస్ నితిన్ కుమార్ పాల్గొన్నారు.

## జూన్ 3న జిల్లాస్థాయి సైక్లింగ్ పోటీలు

**మక్తల్ టౌన్, మే29 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పి.మల్లారెడ్డి, బి.విజయ కాంతారావు ఆదేశాల మేరకు జూన్ 3న ప్రపంచ సైక్లింగ్ దినోత్సవం సందర్భంగా మక్తల్‌లో సైక్లింగ్ పోటీలు నిర్వహించనున్నారు. నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి సైకిలింగ్ పోటీలు జూన్ 3న బుధవారం ఉదయం 7 గంటలకు మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్లో 18 సంవత్సరాలలోపు బాల బాలికలకు 5 కి మీ19 సంవత్సరాలు పైబడిన మహిళలకు పురుషులకు10 కి.మీ రోడ్ స్పీడ్ సైక్లింగ్ పోటీలు నిర్వహించనున్నారు. గెలుపొందిన వారికి మెమొంటోస్, మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేస్తామని అలాగే రాష్ట్ర, జాతీయస్థాయిలో పాల్గొన్న బాలబాలికలను ఘనంగా సన్మానిస్తామని అధ్యక్ష, కార్యదర్శులు తాన్ సింగ్, బి. గోపాలం తెలిపారు. క్రీడా నైపుణ్యతను ప్రదర్శించిన వారిని ఎంపిక చేసి, రాష్ట్ర, జాతీయస్థాయి సైక్లింగ్ క్రీడలకు పంపుతామని వారు తెలిపారు. పిఈటి, పిడిలు, తల్లిదండ్రులు విద్యార్థులను ప్రోత్సహించాలని వారు కోరారు. ఆసక్తిగల బాలబాలికలు స్వంత సైకిల్‌తో, ఆధార్ కార్డు, బోనఫైడ్‌తో జూన్ 3న ఉదయం ఏడు గంటలకు మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్లో రిపోర్టు చేయాలని వారు తెలిపారు. నిర్వహణ కార్యదర్శులు పిఈటి, పిడిలు దామోదర్, విష్ణువర్ధన్, రమేష్, మీనా కుమారి, రేణుక, నాగుల అంజి, చంద్రకళ, నిర్వహిస్తారని బి.గోపాలం తెలియజేశారు.



మాట్లాడుతున్న జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం